**ఎకరాల పరిమితిపై అభిప్రాయ సేకరణ**





TELTEL/2021/81079


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

శనివారం జూలై 6,2024



సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శనివారం జూలై 6,2024 పేజీలు :8 వెల :రూ 6/-


## ఆస్తుల విభజన

# బకాయిల ఖరారు


**9వ షెడ్యూల్‌లో 23, 10వ షెడ్యూల్‌లో 30 సంస్థలపై ఇంతకాలంగా కుదరని ఏకాభిప్రాయం**

**విద్యుత్తు సంస్థలకు చెల్లించాల్సిన నిధులపైనా వివాదం**

**ఈ అంశాలపై చర్చించనున్న ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్, చంద్రబాబు**

**నేడు ప్రజాభవన్‌లో కీలక సమావేశం**





'అక్షర విజేత తెలంగాణ స్టేట్

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన జరిగి.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా.. ఇప్పటికీ అపరిష్కృతంగా ఉన్న ఆస్తుల విభజన, బకాయిల చెల్లింపు అంశాలపై చర్చించడానికి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తొలిసారి భేటీ కానున్నారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో శనివారం సాయంత్రం 6 గంటలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు సమావేశం కానున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పూర్తిచేసింది. ప్రధానంగా షెడ్యూలు-9, షెడ్యూలు-10లలో ఉన్న సంస్థల విభజనపై చర్చించే అవకాశముంది. షెడ్యూలు-9లోని మొత్తం 91 సంస్థల ఆస్తులు, అప్పులు, నగదు నిల్వల పంపిణీపై కేంద్ర హోంశాఖ షీలా భిడే కమిటీని వేసింది. వీటిలో 68 సంస్థలకు సంబంధించిన పంపిణీకి అభ్యంతరాలేమీ లేవు. మిగతా 23 సంస్థల పంపిణీపై ఇరురాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. పదో షెడ్యూలులోని 142 సంస్థల్లో తెలుగు అకాడమీ, తెలుగు యూనివర్సిటీ, అంబేద్కర్ యూనివర్సిటీ వంటి 30 సంస్థల పంపిణీపై ఇంకా వివాదాలున్నాయి. విద్యుత్తు సంస్థలకు సంబంధించి రెండు రాష్ట్రాల మధ్య బకాయిలపై చర్చించే అవకాశముంది. ఏపీ ప్రభుత్వం దాదాపు రూ.24 వేల కోట్లు తెలంగాణకు చెల్లించాల్సి ఉంది. కానీ రూ.7 వేల కోట్లు తెలంగాణ తమకు చెల్లించాల్సి ఉందని ఏపీ చెబుతోంది. తాను బాధ్యతలు చేపట్టాక విభజనకు సంబంధించిన పెండింగ్ అంశాలపై సీఎం ఎ.రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. అపరిష్కృతంగా ఉన్న అంశాలపై నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మార్చిలో సీఎం చొరవతో దిల్లీలో ఏపీభవన్‌కు సంబంధించిన విభజన వివాదం పరిష్కారమైంది. ఇటీవల మైనింగ్ కార్పొరేషన్‌కు సంబంధించిన నిధుల పంపిణీ చిక్కుముడి వీడింది. ఇప్పటివరకు విభజన వివాదాలపై రెండు రాష్ట్రాల అధికారుల మధ్య దాదాపు 30 సమావేశాలు జరిగాయి. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. విభజన అంశాలపై చర్చిద్దామంటూ.. తెలంగాణ ముఖ్యమంత్రికి ఏపీ సీఎం లేఖ రాశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన రేవంత్.. జ్యోతిరావు పులే ప్రజాభవన్‌లో నిర్వహించే చర్చల్లో పాల్గొనాల్సిందిగా చంద్రబాబును ఆహ్వానించారు. ఈ సమావేశంలో ఇరురాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు పలువురు మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, ఆర్థికశాఖ కార్యదర్శులు పాల్గొనే అవకాశం ఉంది. జలవనరుల పంపిణీ, ఉద్యోగుల విభజన అంశాలు కూడా సమావేశంలో చర్చకు వచ్చే అవకాశాలున్నాయి. మిగతా 2 పేజీలో

## చంద్రబాబుకు హైదరాబాద్‌లో

# ఘనస్వాగతం

**తెదేపా అధినేతకు దారిపొడవునా నీరాజనం**

**బేగంపేట నుంచి జూబ్లీహిల్స్ నివాసం వరకు ర్యాలీ**

**వర్షం కురుస్తున్నా వెన్నంటి వచ్చిన కార్యకర్తలు, అభిమానులు**



'అక్షర విజేత తెలంగాణ స్టేట్

తెదేపా అధినేత, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు హైదరాబాద్‌లో ఘనస్వాగతం లభించింది. నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత శుక్రవారం ఆయన తొలిసారి హైదరాబాద్‌కు వచ్చారు. దిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో రాత్రి 7.20 గంటలకు బేగంపేట విమానాశ్రయం చేరుకున్న ఆయనకు తెలంగాణ తెదేపా నేతలు భారీ గజమాలతో స్వాగతం పలికారు. ఆయన వెంట కేంద్ర మంత్రులురామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు జనార్దన్‌రెడ్డి, పయ్యావుల కేశవ్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు ఉన్నారు. బేగంపేట విమానాశ్రయం నుంచి జూబ్లీహిల్స్‌లో బాబు నివాసం వరకు నిర్వహించిన ర్యాలీకి కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. చంద్రబాబు రాక సందర్భంగా బేగంపేట- పంజాగుట్ట రహదారిలో తెదేపా కార్యకర్తల ర్యాలీఅభివాదం చేస్తూ ముందుకు సాగిన చంద్రబాబుచంద్రబాబుకు స్వాగతం పలికేందుకు సాయంత్రం ఐదు గంటల నుంచే పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో బేగంపేటకు చేరుకున్నారు. డప్పుల మోతలు, కోలాటం, జానపద గీతాలతో విమానాశ్రయ ప్రాంగణం మార్మోగిపోయింది. చంద్రబాబునాయుడు వచ్చాక 'మేము మిగతా 2 పేజీలో

# 40 వేల కోట్ల రుణసేకరణ!

**రుణమాఫీకి రూ.31 వేల కోట్లు, రైతుభరోసాకు రూ.5 వేల కోట్లు అవసరమని అంచనా**

**ఆగస్టులోగా తీసుకునేందుకు ప్రభుత్వ ప్రయత్నాలు**

**బాండ్ల విక్రయం, భూముల తాకట్టుకు యోచన**




'అక్షర విజేత తెలంగాణ స్టేట్

రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా పథకాల అమలు కోసం భారీగా రుణాల సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం ముమ్మరంగా కసరత్తు చేస్తోంది. వచ్చే నెల 15లోగా రూ.2 లక్షలలోపు పంట రుణాలు మాఫీ చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. దీనికి రూ.31 వేల కోట్లు అవసరమని ప్రాథమికంగా అంచనా వేసింది. మరోవైపు ప్రస్తుత వానాకాలం(ఖరీఫ్) పంటల సాగు సీజన్ ప్రారంభమై ఇప్పటికే నెల గడిచింది. సెప్టెంబరుకల్లా ముగిసే ఈ సీజన్‌లో రైతుభరోసా(గతంలో రైతుబంధు) పథకం కింద ఎకరానికి రూ.7,500 చొప్పున రైతు బ్యాంకు ఖాతాలో జమచేయాల్సి ఉంది. ఈ పథకానికి కనీసం రూ.5 వేల కోట్లయినా తక్షణం అవసరమని అంచనా. ఇంకోవైపు 18 నుంచి 59 ఏళ్లలోపు వయసుగల రైతులకు జీవిత బీమా కల్పించే పథకానికి మరో రూ.1500 కోట్ల ప్రీమియంను ఎల్ఐసీకి వచ్చే నెల 15లోగా రాష్ట్రప్రభుత్వం చెల్లించాల్సి ఉంది.

**బాండ్ల ద్వారా రూ.15 వేల కోట్లకుపైగా..**

ప్రతి నెలా రూ.ఐదారు వేల కోట్లను బాండ్ల విక్రయం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రిజర్వుబ్యాంకు నుంచి రుణం తీసుకుంటోంది. జులై, ఆగస్టు నెలల్లో బాండ్ల విక్రయంపై రూ.15 వేల కోట్ల నుంచి 18 వేల కోట్ల వరకూ తీసుకునేందుకు అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఇదికాకుండా ప్రభుత్వ భూములను 'తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ'(టీజీఐఐసీ) ద్వారా బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రూ.10 వేల కోట్లకు పైగా రుణాలను సేకరించేందుకు అవకాశాలున్నాయా అని ప్రభుత్వం అధ్యయనం చేయిస్తోంది. అవసరమైతే భూముల తనఖా ద్వారా నిధుల కోసం ప్రత్యేకంగా రైతు సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణం తీసుకోవడంపైనా యోచిస్తోంది. బాండ్ల విక్రయం, భూముల తాకట్టుపై ఎంత వరకూ వస్తాయనేది కొద్దిరోజుల్లో పూర్తి స్పష్టత రానుంది. ఇది తేలిన తరవాత మిగిలిన సొమ్మును ఎలా సేకరించాలనేదానిపై ప్రభుత్వం దృష్టి పెట్టనుందని సమాచారం.

**మంత్రుల కమిటీ నివేదిక ఆధారంగా..**

ఆగస్టు ఆరంభం నుంచి రుణమాఫీ అమలు ప్రారంభమయ్యే సూచనలున్నాయి. మొదట రూ.50 వేలు, ఆ తరవాత రూ.లక్ష.. ఇలా పెంచుతూ ఒక్కో రైతు రుణాన్ని చెల్లించేందుకు గల అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తోంది. మొత్తం 40 లక్షల మంది రైతుల్లో 70 శాతమ మందికిపైగా రూ.లక్షలోపే మిగతా 2 పేజీలో

## జాతీయ రహదారులకు రూ.3,834 కోట్లు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం

'అక్షర విజేత తెలంగాణ స్టేట్

రాష్ట్రంలోని జాతీయ రహదారుల పటిష్ఠం, మరమ్మతులకు కేంద్రం రూ.3,834 కోట్లు కేటాయించింది. పలు రహదారుల విస్తరణ, బైపాస్‌రోడ్లు, వంతెనల భద్రతకు ఈ నిధులు మంజూరు చేసేందుకు వీలుగా 2024-25 ఆర్థిక సంవత్సరం వార్షిక ప్రణాళికలో చేర్చినట్లు కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రంలోని పలు జాతీయ రహదారుల నిర్మాణానికి రూ.7,110 కోట్లను కేంద్రం ఇంతకు మునుపే మంజూరు చేసింది. వాటికి అదనంగా తాజాగా ఈ నిధులను కేటాయించింది. ఇందులో ప్రధానంగా 121 కిలోమీటర్ల రహదారులను పటిష్ఠం చేసేందుకు అనుమతిస్తూ రూ.1,709 కోట్లు కేటాయించింది. నల్గొండ బైపాస్ రోడ్డుతోపాటు మరో మూడు ప్రాంతాల్లో బైపాస్‌రోడ్లు నిర్మాణానికి అనుమతిచ్చింది. ఇటీవల సవివరణ నివేదిక(డీపీఆర్)లకు కూడా ఆమోదించింది. ఈ మేరకు నాలుగు రోడ్ల నిర్మాణానికి రూ.1,325 కోట్లు కేటాయించింది. వంతెనలు, ఆర్వోబీల నిర్మాణానికి రూ.230 కోట్లు, రహదారి భద్రతకు రూ.90 కోట్లు, మరమ్మతులకు రూ.321 కోట్లు నిర్ణయించింది.

# ఖరీఫ్ సాగు ఆలస్యమే!

'అక్షర విజేత తెలంగాణ స్టేట్

వానాకాలం ప్రారంభమై నెలరోజులు దాటినా రిజర్వాయర్లలోకి ప్రవాహాలు చెప్పుకోతగ్గట్టుగా ప్రారంభం కాకపోవడంతో ఖరీఫ్ ఆయకట్టు సాగు జాప్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. తెలంగాణలో వానాకాలంలో భారీ, మధ్యతరహా ప్రాజెక్టుల కింద సుమారు 45 లక్షల ఎకరాల్లో సాగు కావాల్సి ఉంది. జూన్‌లో సాధారణ వర్షపాతం కంటే కొన్ని జిల్లాల్లోనే తక్కువగా నమోదైంది. అయితే ఎగువన మహారాష్ట్ర, కర్ణాటకలలో కూడా భారీ వర్షాలు లేకపోవడంతో రిజర్వాయర్లలోకి ప్రవాహాలు ప్రారంభం కాలేదు. ప్రారంభమైన చోట మిగతా 2 పేజీలో

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION



# ఆస్తుల విభజన.. బకాయిల ఖరారు

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

**ఇప్పటికే కొలిక్కి వచ్చినవి..**

దిల్లీలోని ఏపీభవన్, పటోడి హౌస్, నర్సింగ్ హాస్టల్‌కు సంబంధించి రెండు రాష్ట్రాల మధ్య విభజన చేస్తూ ఈ ఏడాది మార్చి 15న కేంద్ర హోంశాఖ నిర్ణయం తీసుకొంది. దీనికి ఇరురాష్ట్రాలూ అంగీకరించాయి. పదేళ్లు ఉమ్మడి రాజధానిగా నిర్ణయించిన హైదరాబాద్‌లో సెక్రటేరియట్, అసెంబ్లీతో సహా పలు భవనాలు రెండు రాష్ట్రాలు వినియోగించుకొనేలా విభజన జరిగింది. ఇందులో సెక్రటేరియట్, బి.ఆర్.కె.ఆర్ భవన్, ఎర్రమంజిల్‌లోని నీటిపారుదల, రోడ్లు-భవనాలు, గ్రామీణ నీటిసరఫరా విభాగం ఇంజినీర్ ఇన్ చీఫ్ కార్యాలయాలు, అరణ్యభవన్, అసెంబ్లీ, కౌన్సిల్ భవనాలు, ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించి ఖాళీగా ఉన్న మంత్రుల గృహాలను 2019లోనే ఆ ప్రభుత్వం తెలంగాణకు అప్పగించింది. ఏపీకి కేటాయించిన మిగిలిన భవనాల్లో మూడు మినహా అన్నీ అప్పగించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గతంలోనే తెలంగాణ సీఎస్‌కు లేఖ రాశారు. లేక్‌వ్యూ అతిథిగృహం, హెరిటేజ్ కార్యాలయం, సీఐడీ హెడ్ క్వార్టర్స్ మినహా మిగిలినవి అప్పగించాలని ఆయా విభాగాల శాఖాధిపతులకు ఈ ఏడాది జనవరిలో ఆదేశాలు జారీ చేశారు.

**వీటిపై చర్చే కీలకం**

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని షెడ్యూలు-9లోని మొత్తం ఆస్తుల విలువలో రెండు రాష్ట్రాల మధ్య అంగీకారం కుదిరిన సంస్థల వాటా కేవలం 0.7 శాతం మాత్రమేనని, మిగిలిన సంస్థలే కీలకమని, అన్నింటినీ కలిపి జనాభా నిష్పత్తిలో పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ కోరుతోంది. దీనికి తెలంగాణ అంగీకరించడం లేదు. ఎక్కడున్న సంస్థలు వారివే అని.. ఇలా కాకుంటే చట్టానికి మార్పు చేయాల్సి ఉంటుందని పేర్కొంటోంది. మొదట అంగీకారం కుదిరిన సంస్థల పంపిణీపై తేల్చి.. మిగిలిన వాటిపైన మళ్లీ చర్చిస్తే సరిపోతుందని కేంద్ర హోం మంత్రిత్వశాఖ సూచించినట్లు తెలిసింది. షెడ్యూలు-10లో 142 సంస్థలుండగా, ఇందులో ఎక్కువ భాగం శిక్షణకు సంబంధించినవి. వీటి విలువను రూ.38 వేల కోట్లుగా అంచనా వేసినట్లు సమాచారం. ఏపీ ఉన్నత విద్యా మండలి ఆస్తుల పంపిణీ అంశం సుప్రీంకోర్టు తీర్పు తర్వాత కూడా అమలు కాలేదు. షీలా భిడే కమిటీ అన్ని సంస్థలకూ ఒకే పద్ధతిని అనుసరించలేదని తెలంగాణ పేర్కొన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. షెడ్యూలు-9, షెడ్యూలు-10లో పేర్కొనని సుమారు రూ.1,759 కోట్ల విలువైన మరో 12 సంస్థలు ఉన్నట్లు ఆంధ్రప్రదేశ్ పేర్కొంది. ఇందులో హైదరాబాద్ అగ్రికల్చరల్ కో ఆపరేటివ్ ఫెడరేషన్(హాకా), హౌస్‌ఫెడ్, వైద్య విధాన



పరిషత్, లేబర్ వెల్ఫేర్ బోర్డు, ఏవియేషన్ అకాడమీ, డైరెక్టర్ ఆఫ్ ఇన్సూరెన్స్ తదితరాలున్నాయి. మొత్తమ్మీద పదేళ్లయినా పునర్విభజన చట్టంలోని షెడ్యూలు-9, 10లలో ఉన్న సంస్థల విభజన అంశం ఇప్పటివరకూ కొలిక్కి రాలేదు. శనివారం రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటీ కానున్న నేపథ్యంలో.. వీటిపై ఎలాంటి పురోగతి ఉంటుందో వేచిచూడాలి.

**తెలంగాణ లేవనెత్తే అంశాలు**

1. రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఆర్డినెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన 7 మండలాలను తిరిగి తెలంగాణలో చేర్చాలి.
2. ఆంధ్రప్రదేశ్‌కు 1000 కి.మీ. మేర విస్తారమైన తీరప్రాంతం(కోస్టల్ కారిడార్) ఉంది. తెలంగాణకు ఈ తీరప్రాంతంలో భాగం కావాలి.
3. తెలుగు ప్రజల ఆరాధ్యదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి. తెలంగాణకు కూడా తిరుమల తిరుపతి దేవస్థానం(తితిదే)లో భాగం ఇవ్వాలి.
4. కృష్ణా జలాల్లో 811 టీఎంసీల నీటి లభ్యత ఉంది. అంతర్జాతీయ నీటి పంపిణీ సూత్రం ప్రకారం క్యాచ్‌మెంట్ ఏరియా నిష్పత్తిలో నీటి పంపకాలు జరగాలి. అదేవిధంగా తెలంగాణకు 558 టీఎంసీల నీటిని కేటాయించాలి.
5. తెలంగాణ విద్యుత్ సంస్థలకు, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలు రూ.24 వేల కోట్ల బకాయిలను సత్వరమే చెల్లించాలి. ఆంధ్రప్రదేశ్‌కు చెల్లించాల్సినవి ఉంటే.. వాటిని చెల్లిస్తాం.
6. తెలంగాణకు ఓడరేవులు లేవు. విభజనలో భాగంగా ఏపీలోని కృష్ణపట్నం, మచిలీపట్నం, గంగవరం పోర్టుల్లో భాగం కావాలి.

# చంద్రబాబుకు హైదరాబాద్‌లో ఘనస్వాగతం



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

: తెదేపా అధినేత, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు హైదరాబాద్‌లో ఘనస్వాగతం లభించింది. నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత శుక్రవారం ఆయన తొలిసారి హైదరాబాద్‌కు వచ్చారు. దిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో రాత్రి 7.20 గంటలకు బేగంపేట విమానాశ్రయం చేరుకున్న ఆయనకు తెలంగాణ తెదేపా నేతలు భారీ గజమాలతో స్వాగతం పలికారు. ఆయన వెంట కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు జనార్దన్‌రెడ్డి, పయ్యావుల కేశవ్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు ఉన్నారు. బేగంపేట విమానాశ్రయం నుంచి జూబ్లీహిల్స్‌లో బాబు నివాసం వరకు నిర్వహించిన ర్యాలీకి కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు.

**చంద్రబాబు రాక సందర్భంగా బేగంపేట-పంజాగుట్ట రహదారిలో తెదేపా కార్యకర్తల ర్యాలీ అభివాదం చేస్తూ ముందుకు సాగిన చంద్రబాబు**

చంద్రబాబుకు స్వాగతం పలికేందుకు సాయంత్రం ఐదు గంటల నుంచే పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో బేగంపేటకు చేరుకున్నారు. డప్పుల మోతలు, కోలాటం, జానపద గీతాలతో విమానాశ్రయ ప్రాంగణం మార్మోగిపోయింది. చంద్రబాబునాయుడు వచ్చాక 'మేము మీ వెంటే' అంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. వాహనంలో నిలబడి బాబు కార్యకర్తలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. వర్షం కురుస్తున్నప్పటికీ కార్యకర్తలు లెక్కచేయకుండా ర్యాలీలో పాల్గొన్నారు. ఏపీ సీఎం రాకను స్వాగతిస్తూ నగరం మొత్తం పెద్దఎత్తున ఫ్లెక్సీలు, పోస్టర్లు, తోరణాలు ఏర్పాటు చేశారు. కేబీఆర్ కూడలిలో పార్టీ యువనేత పొగాకు జైరామ్ చందర్ ఆధ్వర్యంలో భారీ గజమాలను ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ వద్ద తెదేపా శ్రేణులు భారీ ఎత్తున బాణసంచా కాల్చాయి. బాబుకు స్వాగతం పలికిన వారిలో తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు, అరవింద్‌కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు కంభంపాటి రామ్మోహన్‌రావు, చిలువేరు కాశీనాథ్, తిరునగరి జ్యోత్స్న, కాట్రగడ్డ ప్రసూన, అజ్మీరా రాజు నాయక్, శ్రీపతి సతీష్ తదితరులున్నారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టులో ఏర్పాటు చేసిన ఓ ఫ్లెక్సీ మధ్యాహ్నం నేలవాలగా అక్కడే ఉన్న ట్రాఫిక్ పోలీసులునిలబెట్టారు. దీనిపై కొందరు సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెట్టారని, అలాంటివి పెట్టే వారిపై చట్టరీత్యా చర్యలుంటాయని తెలంగాణ పోలీసు శాఖ 'ఎక్స్'ఖాతా ద్వారా హెచ్చరించింది. ఈ మేరకు ఫ్లెక్సీ పడిపోయిన సీసీ ఫుటేజీని, ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేందుకు పోలీసులు ఫ్లెక్సీ నిలబెట్టిన వీడియోలను పోస్టు చేసింది.

# ఖరీఫ్ సాగు ఆలస్యమే!

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి



వానాకాలం ప్రారంభమై నెలరోజులు దాటినా రిజర్వాయర్లలోకి ప్రవాహాలు చెప్పుకోతగ్గట్టుగా ప్రారంభం కాకపోవడంతో ఖరీఫ్ ఆయకట్టు సాగు జాప్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. తెలంగాణలో వానాకాలంలో భారీ, మధ్యతరహా ప్రాజెక్టుల కింద సుమారు 45 లక్షల ఎకరాల్లో సాగు కావాల్సి ఉంది. జూన్‌లో సాధారణ వర్షపాతం కంటే కొన్ని జిల్లాల్లోనే తక్కువగా నమోదైంది. అయితే ఎగువన మహారాష్ట్ర, కర్ణాటకలలో కూడా భారీ వర్షాలు లేకపోవడంతో రిజర్వాయర్లలోకి ప్రవాహాలు ప్రారంభం కాలేదు. ప్రారంభమైన చోట చాలా నామమాత్రంగా ఉన్నాయి. ప్రాణహిత నుంచి మేడిగడ్డకు 16వేల క్యూసెక్కులు వస్తుండగా, వచ్చిన నీటిని వచ్చినట్లుగా కిందకు వదులుతున్నారు.ప్రస్తుతం కృష్ణా, గోదావరి బేసిన్లలోని ప్రాజెక్టులన్నీ నీటి ప్రవాహం కోసం ఎదురు చూస్తున్నాయి. కృష్ణా బేసిన్‌లో కీలకమైన శ్రీశైలంలోకి ఇప్పటివరకు కేవలం ఆరున్నర టీఎంసీలు రాగా, నాగార్జునసాగర్‌లోకి దాదాపుగా ఏమీ లేనట్లే. ఎగువన ఉన్న జూరాలలోకి ఏడు టీఎంసీలు రాగా, తుంగభద్రలోకి కూడా కేవలం ఎనిమిది టీఎంసీలు వచ్చాయి. రిజర్వాయర్లలో నీటిమట్టాలు పెరిగితే కానీ ఆయకట్టుకు ఎప్పటి నుంచి నీటిని విడుదల చేయాలన్నదానిపై నీటిపారుదల శాఖ నిర్ణయం తీసుకోలేదు. ఇప్పటివరకు ఆ పరిస్థితి కనిపించకపోవడంతో అన్ని ప్రాజెక్టుల చీఫ్ ఇంజినీర్లతో కూడిన ఉన్నతస్థాయి కమిటీ సమావేశం కూడా జరగలేదు.

**ఎగువనా అంతంతే...**

కృష్ణాబేసిన్‌లో ఎగువన కర్ణాటకలో ఉన్న ఆలమట్టిలోకి కూడా ప్రవాహం అంతంత మాత్రంగానే ఉంది. ఇప్పటివరకు 25 టీఎంసీలు మాత్రమే ఆలమట్టిలోకి రాగా, శుక్రవారం కొంత ప్రవాహం పెరిగి 53వేల క్యూసెక్కులు వస్తోంది. ఆలమట్టి, నారాయణపూర్ రిజర్వాయర్లలోకి 90 టీఎంసీలకు పైగా వస్తే కానీ దిగువన ఉన్న జూరాల, శ్రీశైలంలోకి నీటి విడుదల ప్రారంభం కాదు. గత ఏడాది వర్షాభావంతో ఆయకట్టు సాగుపై ప్రభావం పడటంతో పాటు రిజర్వాయర్లలో కనీస నీటిమట్టానికి దిగువన మట్టాలున్నాయి.

**గోదావరి బేసిన్‌లో...**

గోదావరి బేసిన్‌లో కూడా ఇప్పటివరకు పరిస్థితి ఆశాజనకంగా లేదు. రాష్ట్రంలో అత్యధిక ఆయకట్టు ఉన్న శ్రీరామసాగర్‌లోకి కేవలం ఐదు టీఎంసీలు మాత్రమే వచ్చాయి. సింగూరు, నిజాంసాగర్‌లలోకి ఏమీ రానట్లే. కడెం, ఎల్లంపల్లి, మధ్యమానేరు, దిగువ మానేరు ఇలా అన్నింటిలోనూ ఇదే పరిస్థితి. మధ్యతరహా ప్రాజెక్టుల్లోకి కూడా ప్రవాహాలు లేవు. రెండు బేసిన్లలోని 36 మధ్యతరహా ప్రాజెక్టుల కింద నాలుగున్నర లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. పెద్దవాగు,

# ఎకరాల పరిమితిపై అభిప్రాయ సేకరణ



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

పంటలు సాగయ్యే భూముల్లో ఎన్ని ఎకరాలకు రైతు భరోసా అందించాలనే దానిపై రైతులతో సమావేశాలు నిర్వహించి నిర్ణయించాలని రాష్ట్ర మంత్రివర్గ ఉపసంఘం స్పష్టం చేసింది. ఈనెల 11 నుంచి 16 వరకు జిల్లా మంత్రుల ఆధ్వర్యంలో రోజుకు 3 సమావేశాల చొప్పున రైతులతో నిర్వహించాలంది. స్థిరాస్తి, బంజరు, ఇతర సేద్య యోగ్యం గాని భూములకు సాయం ఇవ్వరాదని పేర్కొంది. రైతుల అభిప్రాయాలతో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన శుక్రవారం రైతుభరోసా మంత్రివర్గ ఉపసంఘం సచివాలయంలో సమావేశమైంది. సభ్యులైన రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్యకార్యదర్శి సందీప్ సుల్తానియా, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్‌రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు ఇప్పటివరకు అమల్లో ఉన్న రైతుబంధు పథకం తీరుపై దృశ్యరూపక ప్రదర్శన ఇచ్చారు.

**93 శాతం మంది అయిదెకరాల లోపువారు**

రైతుబంధు సాయం 68 శాతం సాగు భూములకు దక్కగా.., 32 శాతం సాగేతర భూముల వారు పొందుతున్నారని అధికారులు తెలిపారు. 12 విడతలలో దాదాపు రూ.25,670 కోట్ల నిధులు వారికి దక్కాయన్నారు. రాష్ట్రంలో 93 శాతం మంది అయిదెకరాల్లోపు చిన్న, సన్నకారు రైతులున్నారని తెలిపారు. భూముల సాగుదారుల్లో 17.5 శాతం కౌలు రైతులని వెల్లడించారు. ఇప్పటికే రైతు వేదికల ద్వారా రైతుల నుంచి వచ్చిన అభిప్రాయాలను వివరించారు. కొందరు అయిదెకరాలు, మరికొందరు పదెకరాలు, ఇంకొందరు అంతకంటే ఎక్కువ పరిమితి ఉండాలన్నారని తెలిపారు. కౌలుదారులకు రైతు భరోసా వర్తింపుపైనా కొంత సానుకూలత, మరికొంత వ్యతిరేకత వచ్చిందన్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీ, డీసీసీబీ ఛైర్మన్లు ఇతర ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వ ఉద్యోగులకు రైతు భరోసాను మినహాయించాలని కోరారని వెల్లడించారు. ఆదాయ పరిమితిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయని అధికారులు ఉపసంఘానికి తెలిపారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి, మంత్రులు మాట్లాడుతూ, ఇకపై సాగు భూములకే సాయం అందాలని స్పష్టం చేశారు. ఎకరాల పరిమితిపై రైతుల సూచనల మేరకు నిర్ణయం తీసుకోవాలని అభిప్రాయపడ్డారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
శనివారం జూలై 6,2024

## జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ ప్రతేక్ జైన్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పదవి కాల పరిమితి గురువారంతో పూర్తి అయినందున శుక్రవారం జడ్పీ సీఈఓ ఛాంబర్ లో కలెక్టర్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి సుధీర్ కలెక్టర్ ను సాదరంగా ఆహ్వానించారు.

## సదరమ్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
వికారాబాద్ జిల్లా వికలాంగులకు సదరం క్యాంపుకు సంబంధించి జూలై 6 (శని వారము) న 11.00 గంటల కేంద్రాలకు స్లాట్స్ పెట్ట బడుతుందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. క్యాంపులు ఈనెల( జూలై) 12.23,24.30.31 తేదీల్లో తాండూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించే క్యాంపులకు స్లాట్ బుక్ చేసుకున్న అంగవైకల్యం, బుద్ధి మాంద్యత, చెవుడు మూగ వారు దరఖాస్తుదారులు హాజరుకావాలని, 09.16,19,.25.న వికారాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో నిర్వహించే క్యాంపులకు అంగ వైకల్యం, అంధులు హాజరుకావాలని,సదరం సర్టిఫికెట్ ఇది వరకు పొంది సర్టిఫికేట్ కాల పరిమితి అయి పోయిన వారితో పాటు కొత్తగా స్లాట్ బుక్ చేసు కొన్న వారు హాజరు కావాలి మొత్తం 650 స్లాట్స్ అందు బాటులో ఉన్నాయని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## మహిళలు ఆర్థికంగా బలపడాలి మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్




అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
మహిళలు తమ సొంత కాళ్లపై నిలబడి, ఆర్థికంగా ఎదగాలని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. శుక్రవారం శివరాం నగర్ కాలనీలో నిర్మన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 31వ వార్డు కౌన్సిలర్ మాలే గాయత్రి లక్ష్మణ్ ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ పత్రాల డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కుట్టుమిషన్ శిక్షణ పొందిన 80 మంది మహిళలకు చైర్ పర్సన్ చేతుల మీదుగా కుట్టు మిషన్ శిక్షణ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మాలే గాయత్రి లక్ష్మణ్, కౌన్సిలర్ చందర్ నాయక్, నాయకులు మాలే లక్ష్మణ్, కోఆర్డినేటర్ రిత్విత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాతీర్పుకు వక్రభాష్యాలు చెబుతారా?

**ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన వ్యక్తికి జగన్ వంతపడటం సిగ్గుచేటు**

**జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**



అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట:పోలింగ్ బూత్‌లోకి చొరబడి ఈవీఎం పగలగొట్టి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి జగన్ వంతపాడడం సిగ్గుచేటని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి విమర్శించారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ 'పిన్నెల్లి మంచివాడు, సౌమ్యుడు అని జగన్ చెప్పడం సిగ్గుచేటని, కుల, మత, ప్రాంతాలేవీ చూడమని చెప్పిన జగన్‌కు 11 సీట్లే ఎందుకొచ్చాయో, .పోలింగ్ కేంద్రంలోకి చొరబడి ఈవీఎంను పగలగొట్టేంత మంచితనం ఉన్న ఆయన ఇప్పుడు ఎందుకు ఓడిపోయారో ఆత్మవిమర్శ చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రజాతీర్పుకువక్రభాష్యాలు చెబుతున్న జగన్ ఎన్నికల్లో ఘోర పరాజయం పొందినా.. జగన్‌లో మార్పు రాలేదని,. ప్రజాతీర్పును గౌరవించేందుకు ఆయన ఇంకా సిద్ధపడలేదు. ఓటమిని అంగీకరించక, రోజుకో మాట చెబుతూనే ఉన్నారని బాలాజి మండి పడ్డారు. నెల్లూరు జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో ములాఖత్ అనంతరం జగన్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.రెండు వారాల క్రితం ఈవీఎంల వల్ల తాము ఓడిపోయామని చెప్పిన జగన్, చంద్రబాబు ఇచ్చిన మోసపూరిత హామీల వల్ల 10% ఓట్లు అటువైపు మారి చంద్రబాబు అధికారంలోకి వచ్చారని చెప్పటం శోచనీయమన్నారు. ప్రజలు సుస్పష్టమైన తీర్పు ఇచ్చినా ప్రజల్లో తమపై ఉన్న వ్యతిరేకతను గుర్తించడానికి సిద్ధంగా లేమనే విషయాన్ని చెప్పకనే చెప్పారని పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పు వక్రభాష్యాలు చెబుతూ, అధికార పార్టీపై దుమ్మెత్తి పోయటానికే జగన్ సమయం కేటాయించటం సరికాదన్నారు. ప్రజాతీర్పును గౌరవిస్తూ ప్రభుత్వానికి నిర్ణయాత్మక సలహాలు ఇస్తూ ప్రజా మద్దతు పొందాలని హితవు పలికారు.

## నేలకొండపల్లి లోని ఎస్సీ బీసీ కాలనీ 13 వార్డు రోడ్డు పరిస్థితి దారుణం ..

అక్షర విజేత నేలకొండపల్లి
ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ%శీ% నేలకొండపల్లి మండలం నేలకొండ´పల్లి లోని ఎస్సీ బీసీ కాలనీ 13, వార్డు రోడ్డు పరిస్థితి దారుణం. నేలకొండపల్లిలో 13, వార్డు రోడ్డు పరిస్థితి దారుణంగా చోటుచేసుకుంటుంది. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎంతమంది అధికారి వచ్చిన, మా రోడ్డు పట్టించుకునే పరిస్థితి లేరు అని ప్రజలు వాపోతున్నారు.ఎలక్షన్ వచ్చినప్పుడు ఓట్ల కోసం వచ్చి ప్రతి ఒక్క నాయకుడు హామీలు ఇచ్చి పోతారు తర్వాత మమ్మల్ని పట్టించుకునే నాధుడే లేదని, ఈ బజారు వాస్తులు తెలియపరుస్తున్నారు.వర్షం కాలం వచ్చిందంటే మా రోడ్డు పరిస్థితి దారుణంగా తయారవుతుంది, రోడ్డు గుంతలు ఏర్పడి గుంతల్లో వర్షపు నీరు ఆగి నిలవ ఉండటమే గాక బురద ఏర్పడి రోడ్డు మొత్తము జల మాయమై పోతుందని, విద్యుత్ స్తంభాలు లేక చీకట్లో రావాలన్నా ఈ బజారుకి పాములు తేళ్లు సంచరిస్తున్నాయని. ఈ వర్షాకాలంలో నీళ్లు నిలువ గుంతలలో ఉండటంవల్ల,డెంగు మలేరియా టైఫాయిడ్ విషపూరితమైన జ్వరాలు



వచ్చే ప్రమాదం ఉందని వాస్తవ్యులు తెలియపరుస్తున్నారు.ఈ బజారులో 40 ఇండ్లు దాకా ఉన్నవి మా పరిస్థితి దారుణంగా ఉందని మమ్మలని అధికారులు నాయకులు గుర్తించి, మా రోడ్డు సీసీ రోడ్డుగా నిర్మించాలని, అలాగే విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి స్ట్రీట్ లైట్ ఏర్పాటు చేయవలసింది గా కోరుచున్నారు.

## ఉమ్మడి జిల్లా నీటిపారుదల ప్రాజెక్టుల పై సమీక్షా సమావేశంలో పాల్గొన్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి .

అక్షర విజేత గద్వాల్ బ్యూరో
ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నీటి పారుదల ప్రాజెక్టుల సమీక్షా సమావేశంలో గద్వాల ప్రాజెక్టుల సమస్యలు పరిష్కరించాలని నీటి పారుదల సౌకర్యాల పెంపు పై వివరించిన గద్వాల ఎమ్మెల్యే .ప్రత్యేక చొరవ తీసుకుని గద్వాల ప్రాజెక్టులపై ఆరా తీసిన మంత్రి జూపల్లి త్వరితీగతిన పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశాల జారీ సమీక్షా సమావేశంలో ప్రముఖ ప్రాజెక్టులైన జూరాల, నెట్టెంపాడు, గట్టు ప్రాజెక్టుల గురించి ప్రత్యేక ప్రస్తావన హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ సచివాలయంలో మంత్రివర్యులు జూపల్లి కృష్ణా రావు, దామోదర రాజా నర్సింహా, నగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి . ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నీటి పారుదల ప్రాజెక్టుల పై సమీక్షా సమావేశంను నిర్వహించడం జరిగింది.



ఈ సమావేశంలో ఎమ్మెల్యేమాట్లాడుతూ...నెట్టెంపాడు ప్రాజెక్టు నీటి సమర్థ్యం మొత్తం 4 టీఎంసీ లు రెండు పంటలకు నీటిని అందించే అవకాశం ఉండేది ప్రస్తుతం సీపేస్ (లీకేజీలు, నిర్మాణ లోపలు) కారణాల వల్ల 2టీఎంసీ లకు చేరింది దీనివల్ల ఒకే పంటకు నీటిని ఇవ్వ గలుగుతున్నందున ప్రాజెక్టుకు అవసరమైన మారమ్మత్తులు చేసి 4టీఎంసీ లకు అందుబాటులోకి తెచ్చే విదంగా చూడాలని వివరించారు.గట్టు రిజర్వాయర్ పనులు ఆగిపోయాయని త్వరతిగతిన ప్రాజెక్టు పూర్తి చేసి గట్టు ప్రాజెక్టు ఆయకట్టుకు నిరందించాలని కోరారు, దీని వల్ల వెనకబడిన ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని, అభివృద్ధి చెందుతుందని తెలిపారు.మంత్రి జూపల్లి మాట్లాడుతూ...గద్వాల ఎమ్మెల్యే సమీక్షా సమావేశంలో తీసుకు వెళ్లిన సమస్యలపై మంత్రి జూపల్లి కృష్ణా రావు ప్రత్యేకంగా చొరువ తీసుకొని గద్వాలలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలనీ, సమస్యలు పరిష్కరించాలని, నెట్టెంపాడు ప్రాజెక్టును పరిశీలించి, మరమ్మత్తులు పూర్తి చేసి 4టీఎంసీ వరకు నీటిని పెంచాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అరెస్టులతో విద్యార్థుల ఉద్యమాలను ఆపలేరు -సురేష్




అక్షర విజేత ధరూర్ మండలం
అక్రమ అరెస్టులతో విద్యార్థుల ఉద్యమాలను ఆపలేరని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ గద్వాల్ జిల్లా కన్వీనర్ సురేష్ అన్నారు ఈ అక్రమంగా అరెస్టు చేసి ధరూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని వారు పేర్కొన్నారు..ప్రభుత్వం మారింది కానీ.. ప్రభుత్వ తీరు మారలేదు.. అక్రమ అరెస్ట్ లు ఆగలేదు..అక్రమ అరెస్టులు ఉద్యమాలను ఆపలేరు దగాపడ్డ ఈ తెలంగాణలో విద్యార్థులను మరియు నిరుద్యోగులను ఇంత నిర్లక్ష్యం చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగే వరకు విద్యార్థి లోకం గర్జిస్తుందని హెచ్చరిస్తున్నాం

## బిజెపి పిలుపుతో అమ్మపేరుతో మొక్క కొత్తపల్లిలో మొక్కలు నాటిన బీజేపీ నాయకులు



అక్షరవిజేత, పాపన్నపేట
ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు అమ్మ పేరుతో మొక్క నినా దంతో శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా శుక్ర´వారం పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లి లో బూతు స్థాయిలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ఎన్ రెడ్డి, మెదక్ పట్టణ అధ్యక్షులు నాయినిప్రసాద్, పాపన్నపేట మండల అధ్యక్షులు బికొండ రాములు, మండల ప్రధాన కార్యదర్శి మెట్టు దుర్గాప్రసాద్, మండల స్థాయి నాయకులు, వివిధ మోర్చా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,కొత్తపల్లి బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విజేత
శనివారం జూలై 6,2024
అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE
ENABLE
NOTIFICATION




# అధికారులు సమన్వయంతో కృషి చేయాలి






అక్షర విజేత గట్టు మండలం

గ్రామాలలో విద్య, వైద్యంతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి పరిచే దిశగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు కోరారు. గురువారం జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలంలో నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో " సంపూర్ణత అభియాన్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా మండల కేంద్రంలో విద్యార్థులతో భారీ అవగాహన ర్యాలీని నిర్వహించి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి గ్రామంలో అభివృద్ధి సాధించే విధంగా ప్రతిజ్ఞ గావించారు. కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముందు జిల్లా అదరపు కలెక్టర్ నీతి ఆయోగ్ ఢిల్లీ ప్రతినిధి శ్రియ నాయర్, సంబంధిత అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి మాట్లాడుతూ, నీతి ఆయోగ్ ద్వారా దేశంలోని 500 మండలాలను వెనుకబడిన మండలాలుగా గుర్తించడం జరిగిందని, ఇందులో గట్టు మండలాన్ని కూడా వెనుకబడిన మండలంగా గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఈనెల 4వ తేదీ నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకు 6 అంశాలపై అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు ఎప్పటికప్పుడు వైద్య చికిత్సలు, బాలింతలకు పౌష్టికాహారం, మండలంలోని గ్రామాలలో 30 సంవత్సరాలకు పైబడిన వారిలో రక్తపోటు, మధుమేహం వ్యాధులను గుర్తించడం, రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు అందజేయడం, మహిళా సంఘాలకు రివాల్వింగ్ ఫండ్ 100 శాతం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. గట్టు మండలంలో వైద్య విద్య ఆరోగ్యం వ్యవసాయ రంగాలలో అభివృద్ధి పరిచేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలి అన్నారు. మహిళా సంఘాల అభివృద్ధికి, కొత్తగా ఏర్పడే మహిళా సంఘాలకు ఆర్థిక అభివృద్ధి కోసం రుణాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గ్రామాలలో గర్భిణీలు, బాలింతల ఆరోగ్యం పట్ల ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ప్రత్యేక చరచూపాలన్నారు. ఈ సందర్భంగా గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం తదితర అంశాలపై వైద్య శాఖ ఆధ్వర్యంలో స్కిట్ నిర్వహించి అవగాహన కల్పించడం జరిగింది. టీచ్ ఫర్ చేంజ్, భవిష్య భారత్ అనే స్వచ్ఛంద సంస్థలు జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మంచి విద్యను అందించేందుకు పనిచేయడం జరుగుతుందని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తెలిపారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు తమ వంతు కృషి చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నీతి ఆయోగ్ ఢిల్లీ ప్రతినిధి శ్రియ నాయర్, మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, వైద్య విద్య శాఖల అధికారులు, ఎంపీడీవో చెన్నయ్య, అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, స్థానిక ప్రజాప్రతినిధులైన మాజీ ఎంపీపీ విజయ్, జెడ్పిటిసి శ్యామలతో పాటు పెద్ద ఎత్తున విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ భవన్ ముందు ఆందోళన చేస్తున్న గద్వాల కాంగ్రెస్ పార్టీ నాయకులు...



అక్షర విజేత గద్వాల్ బ్యూరో గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ గద్వాల నాయకులు ఎమ్మెల్యేను పార్టీలో చేర్చుకొవద్దని ధర్నా చేస్తూ సరితమ్మ తిరుపతయ్య ఇంచార్జీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి పని చేస్తామన్నారులి...

## 1లక్ష రూపాయల ఎల్ ఓ సి లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే



అక్షర విజేత గద్వాల్ బ్యూరో

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు మల్డకల్ మండలం పరిధిలోని కుర్తిరావుల చెరువు గ్రామానికి చెందిన నరేష్ కుమార్ సన్నాఫ్ తిమ్మయ్య కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 1లక్ష రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి . చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నరసింహారెడ్డి, డి.వై రామన్న, తిమ్మారెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ దానసరి సీతక్క ని కలిసిన మార్క సతీష్ కుమార్



అక్షర విజేత సిద్దిపేట

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ దానసరి సీతక్క ని శు క్రవారం రోజు మార్క సతీష్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ గిరిజన సంక్షేమ శాఖ సీతక్క ని గాంధీ స్వర్గీయ గాంధీ జ్యోతిరావు పూలే శ సీతక్క నివాసంలో కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో సితక్క చేసినటువంటి కార్యక్రమాలతో కూడినటువంటి ఆమె చిత్రపటాన్ని బహుకరిస్తూ రాష్ట్రంలో అప్పుడు ఇప్పుడు ఎల్లప్పుడు బడుగు బలహీన వర్గాల కోసం ఆదివాసుల కోసం మీరు చేస్తున్న కృషి అమోఘం అద్భుతం తెలంగాణ రాష్ట్ర ప్రజలు మీకు ఇచ్చే గౌరవం మీ పట్ల ఆదివాసులు చూపించే ప్రేమ మేము ప్రత్యక్షంగా చూసాము మీ అభిమానిగా కాంగ్రెస్ పార్టీకి ఒక సైనికునిగా పనిచేస్తూ మీలాంటి గొప్ప నాయకురాలు కాంగ్రెస్ పార్టీలో ఉండడం కాంగ్రెస్ పార్టీకి అదృష్టం మునుముందు కూడా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ మీరు నెరవేర్చిన అందుకుగాను కృతజ్ఞత భావంగా శుక్రవారం రోజు కలవడం జరిగింది సిద్దిపేట జిల్లాలో ప్రత్యేక దృష్టి పెట్టి కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించే విధంగా తగు చర్యలు తీసుకొని వారికి ఒక గుర్తింపుని ఇవ్వాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందని వేడుకోవడం జరిగింది పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని సీతక్క చెప్పారు మీ పట్టుదల మీ కృషి వల్లనే పార్టీ అధికారంలోకి వచ్చింది మీరు రాబోయే గ్రామస్థాయి ఎలక్షన్స్ లో కూడా కష్టపడి పని చేయాలని అందరూ కలిసికట్టుగా ఉండాలని సూచించారు పార్టీ కోసం పని చేయాలి పార్టీ సిద్ధాంతం కోసం పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క సిద్దిపేట జిల్లా కార్యకర్తలను ఉద్దేశించి కష్టించి పనిచేసిన వారికి కచ్చితంగా గుర్తింపు ఉంటుందని ఈ కార్యక్రమంలో గుర్తు చేశారు అలాగే ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రతి ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించే దిశలో నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క కి శాలువాతో సత్కరించి ఆమె ఫోటోను బహుకరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మార్క సతీష్ కుమార్ రాహుల్ గౌడ్ కృష్ణ వర్ధన్ సిద్దిపేట జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి నిధులు కేటాయించాలి.



అక్షర విజేత: చింతలపూడి

కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడటానికి దోహదపడినచంద్రబాబు కేంద్ర మొదటి బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక కేటాయింపులు జరిగేలా మోడీపై ఒత్తిడి తీసుకురావాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి హరినాథ్ డిమాండ్ చేశారు.రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విభజన హామీలు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి బుందేల?ండ్ తరహాప్యాకేజీ, పోలవరం లాంటి ప్రాజెక్టు నిర్మాణపునిధులు ,నిర్వాసితుల ఆర్ఆర్ ప్యాకేజీకోసం కేంద్రం మెడలు వంచడానికి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హరినాథ్ కోరారు. రాష్ట్ర ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించి నఓటర్ల ఆశలు నెరవేర్చకపోతే రాబోయే రోజుల్లో తీవ్ర నిరసన ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఎన్డీఏ కూటమిలో ఉన్న. నితీష్ కుమార్ ఇప్పటికే బీహార్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వాలని తన మంత్రివర్గ సమావేశంలో కేంద్రంతో డిమాండ్ చేయాలనికీలక నిర్ణయం తీసుకున్నారు. చంద్రబాబు తనదైన శైలిలో కేంద్రం నుండి నిధులు రాబట్టకపోతే తాను ప్రకటించిన పథకాల అమలుకుతీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని హరినాథ్ హెచ్చరించారు. ఇప్పటివరకు జరిగిన జగన్మోహన్ రెడ్డి పాలనలో వివిధ శాఖల్లో జరిగిన అవినీతిపై శ్వేత పత్రాలు విడుదల చేసినంత మాత్రాన ప్రయోజనం నెరవేరదు. తనదైన ముద్ర వేసుకునేందుకు పథక రచనచేయాలి. రాష్ట్రాన్ని కొల్లగొట్టేందుకు ఆదానీలాంటి వాళ్ళకి ఇచ్చిన పబ్లిక్ రంగ సంస్థలను, పోర్టులను తిరిగి స్వాధీనం చేసుకోవటానికి కేంద్రం అంగీకరించదు.కూటమిలో భాగస్వామ్యం వహిస్తున్న పవన్ కళ్యాణ్ ,బిజెపి రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంపై ఈనాటి వరకు ఒత్తిడి చేసేందుకు ప్రణాళిక రూపొందించలేదు.అమరావతి రాజధాని నిర్మాణం విషయంలో ఎంత తొందరగా కార్యాచరణకు సిద్ధమైతే అంతగా పాలనపై ప్రజలకు నమ్మకం ఏర్పడుతుంది. అధికారం పొందిన తరువాత సమీక్షలకే పరిమితమైతే ప్రజలలో పాలన పట్ల కౌంట్ డౌన్ ప్రారంభమవుతుందని హరినాథ్ హెచ్చరించారు . స్వదేశీ న్యాయం పేరిటమూడు కొత్త నేర చట్టాలు భారతీయ న్యాయ సంహిత, నాగరిక్ సురక్ష, సాక్ష్య అధినియమ్ జూలై 1 నుండి అమల్లోకి తెచ్చింది. దీనిపై చంద్రబాబు వైఖరి ఏమిటో స్పష్టం చేయాలి. వామపక్ష ప్రజాస్వామ్య శక్తులు రాష్ట్ర ప్రజా సమస్యలపై నూతనంగా ఏర్పడిన ప్రభుత్వ హామీల అమలుకై ఉద్యమించాలని హరినాథ్ విజ్ఞప్తి చేశారు..

## ప్రయాణికుడిపై ఆర్ టి సి ఉద్యోగి ఫైర్..!

అక్షరా విజేత గద్వాల్ బ్యూరో

గద్వాల్ బస్టాండ్ లో కంట్రోలర్ సిబ్బంది ఉద్యోగి సామాన్య ప్రజలను అసభ్య పదజాలం ఉపయోగించి మాట్లాడుతున్నాడని ఓ ప్రయాణికుడు సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు.ఒక వ్యక్తి ఐజకు ఎప్పుడు బస్సు ఉంది సార్ అని అడిగితే "ఒకసారి చెప్తే అర్థం కాదా..రెండోసారి చెప్పాల్నా" అంటూ ఆ వ్యక్తిని అసభ్యకరంగా మాట్లాడి ఆ వ్యక్తి ఫోటో తీస్తుండగా నీవు ఫోటో తీస్తే నీ ఫోను పగులకొడుతా ఏం రా..బె..అనే పదా జలం ఉపయోగించి నీ కథ ఏమిరా.. అంటున్నాడు.అయితే ఆర్టీసీ డిపార్ట్మెంట్లో ఈ ఉద్యోగి పై ఆర్టిసి సిబ్బంది డిపో మేనేజర్ తగు చర్యలు తీసుకొని సామాన్య ప్రజలకు న్యాయం చేయాలని ప్రజలు అంటున్నారు. ఈ ఉద్యోగి ఇంతకు మొదలు కూడా కండక్టర్గా పని చేస్తున్నప్పుడు ఐజా గద్వాల్ రూట్ లో చాలామంది ప్రజలని ఇబ్బందులు పెట్టిన విషయం ప్రజలకు తెలిసిన విషయమే, అయితే 2: గం..పది నిమిషాలకు సామాన్య ప్రజలు బస్సు గురించి అడిగితే ఈ వ్యక్తి అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడు ఇది ఎంతవరకు సమంజసం అని పబ్లిక్ ప్రజలు అంటున్నారు. వెంటనే ఈ ఉద్యోగి పైన తెలంగాణ ఆర్టీసీ డిపార్ట్మెంటు, డిపో మేనేజర్ తగు చర్య తీసుకోవాలని కోరారు.

## సిద్దిపేట కలెక్టరేట్ ముట్టడికి బీజేవైఎం యత్నం.. అరెస్ట్



అక్షర విజేత సిద్దిపేట

తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకి ఇచ్చినా హామీలు నేరవేర్చకుండా మొండి వైఖరిని నిరసిస్తూ బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం రోజు ఉదయం ఛలో కలెక్టరేట్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున నిరసన తెలియజేయడానికి తొగుట మండల భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు యువ మోర్చా నాయకులు సిద్దంగా ఉన్న తరుణంలో ముందస్తు అరెస్టులు చేస్తూ నిరసనను నీరుగార్చే ప్రయత్నం చేస్తున్న అధికార పార్టీ కాంగ్రెస్.ఎన్ని అవరోదాలు వచ్చిన ప్రజల పక్షాన మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మరియు బీజేపీ నాయకులు విరామం లేకుండా మరింత గుండే ధైర్యంతో పోరాటాలు చేస్తూనే ఉంటామని వారు తెలియజేయడం జరిగింది. అరెస్ట్ అయిన వారిలో తొగుట మండల ఉపాధ్యక్షులు ఐలిగొండ చంద్రశేఖర్ గౌడ్, ఎల్లారెడ్డిపేట మాజీ ఉపసర్పంచ్ నరెడ్ల ప్రవీణ్ రెడ్డి, తొగుట బూత్ అధ్యక్షులు బాల్ రెడ్డి మరియు లింగం, ఎల్లారెడ్డిపేట బూత్ అధ్యక్షులు చంద్రారెడ్డి నవీన్ రెడ్డి ఉన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
శనివారం జూలై 6,2024
హైదరాబాద్

SUBSCRIBE
ENABLE
NOTIFICATION

## తల్లితండ్రుల పేరుతో మొక్కలు నాటాలి పొన్నం ప్రభాకర్



అక్షర విజేత సిద్దిపేట

తల్లి పేరు మీద ప్రతి ఒక్కరు ఒక మొక్కలు నాటాలని దేశ ప్రధానమంత్రి చెప్పారు.మీరు కూడా మీకు ఇష్టమైన వారి పేరు మీద మొక్కను నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలి.మాస్కు, ఆక్సిజన్ ఎప్పటికీ పెట్టుకునే రోజులు రాకూడదంటే మన తక్షణ కర్తవ్యం వాతావరణ సమతుల్యాన్ని కాపాడుకోవడం కోసం మొక్కలను నాటి సంరక్షించుకోవడమే.సమాజంలో భావి భారత పౌరులుగా పాఠశాల స్థాయి నుండి ఇలాంటి సామాజిక కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనాలి.అన్ని ఈవెంట్లలో విద్యార్థులు గెలిచిన ఓడిన పాల్గొనాలి.నాకెందుకులే అని కాకుండా నేను నేర్చుకోవాలి అనే పోరాట పటిమ ప్రదర్శించాలి.పోరాట పటిమ ఉన్నవాళ్లే చరిత్రలో నిలుస్తారు.జిల్లాలో 21 లక్షల మొక్కలు నాటుటకు ప్రభుత్వం నిర్ణయించింది.జిల్లాలో హుస్నాబాద్ నియోజకవర్గం మొదటి స్థానంలో ఉండేలా వన మహోత్సవ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలి. పభుత్వం మోడల్ స్కూల్ అందరిదీ.. తర్వాత జనరేషన్ విద్యార్థులకు మంచిగా అందించేలా ప్రస్తుత విద్యార్థులు క్రమశిక్షణతో నడుచుకోవాలి. పాఠశాలలో అవసరమైన అన్ని వసతులను సమకూరుస్తాము.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన వాతావరణాన్ని క్లీన్ గా మరియు గ్రీన్ గా ఉంచుకోవాలంటే మొక్కలను నాటి పెద్ద చేయడం ఒకటే మార్గం.గ్రీనరీ ని పెంచుటకు ప్రతి ఒక్క విద్యార్థి ఒక మొక్కను నాటి దాన్ని సురక్షితంగా సంరక్షించాలి.గెలుపు, ఓటములు సాధారణం ప్రతి విద్యార్థి తప్పనిసరిగా అన్ని రకాల కాంపిటేషన్లలో పాల్గొనాలి. తద్వారా జీవితంలో ఏ విషయంలోనైనా కాన్ఫిడెన్స్ పెరుగుద్ది.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గరీమ అగ్రవాల్, హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న, జిల్లా అటవీశాఖ అధికారి శ్రీనివాస్, హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.1

## హుస్నాబాద్ నియోజకవర్గ సమీక్షా సమావేశం హాజరైన పొన్నం ప్రభాకర్





అక్షర విజేత సిద్దిపేట

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఆర్డీఓ కార్యాలయంలో హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి అభివృద్ధి సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి %ు% స్థానిక శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్.ఈ సమావేశంలో పాల్గొన్న సిద్దిపేట, కరీంనగర్, హన్మకొండ కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు మరియు జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు.

# దొంగలించబడిన (66) ఫోన్లను రికవరీ చేసి సంబంధిత బాధితులకు అందజేసిన డాక్టర్ బి అనురాధ కమిషనర్



అక్షర విజేత సిద్దిపేట

సెల్ ఫోన్ ఎక్కడైనా పడిపోయిన, ఎవ్వరైనా దొంగలించిన వెంటనే సీఈఐఆర్ డాటా నమోదు చేయాలి ఫోన్ రికవరీ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. 20-ఏప్రిల్-2023 నుండి శుక్రవారం రోజు వరకు 920 సెల్ ఫోన్లు సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా గుర్తించి స్వాధీనం చేసుకుని సంబంధిత బాధితులకు అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఫోన్ దొరికిన బాధితులు మీ బంధువులలో, మీ గ్రామాలలో మీ స్నేహితులలో ఎవరిదైనా ఫోన్ దొంగతనం జరిగిన ఎక్కడైనా పడిపోయిన వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయాలి అనే విషయం పై వారందరికీ అవగాహన కల్పించాలని సూచించారు.శుక్రవారం రోజు వరకు జిల్లాలో సీఈఐఆర్ పోర్టల్ 2560 మంది సెల్ఫోన్ పోయినట్లు నమోదు చేసుకున్నారు.అందులో నుండి 920 సెల్ ఫోన్లు రికవరీ చేసి సంబంధిత బాధితులకు అప్పగించడం జరిగింది.మిగతా ఫోన్లు కూడా త్వరలో ట్రేస్ ఔట్ చేసి సంబంధిత బాధితులకు అప్పగించడం జరుగుతుంది.సెల్ఫోన్ పోయిందా.. అయితే టెన్షన్ పడకండి.. వెంటనే సీఈఐఆర్ లాగిన్ అయి వివరాలు నమోదు చేసుకుంటే తొందర్లోనే ఫోన్ ఎక్కడుందో కనిపెట్టొచ్చని సిద్దిపేట పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రస్తుత రోజుల్లో చిన్నవాళ్ల నుంచి వృద్ధుల వరకు ప్రతిఒక్కరి జీవితంలో సెల్ఫోన్ ఒక భాగమైపోయింది. ఒక్కోసారి ఫోన్ కనిపించకపోయినా.. ఎక్కడైనా పోగొట్టు. కున్నా.. ఎవరైనా దొంగిలించినా.. ఆ బాధ వర్ణణాతీతం. ఈ సమస్యను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక వెబ్ సైటను అందుబాటులోకి తీసుకొచ్చింది.. అదే సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్). సెల్ఫోన్ పోయిన వెంటనే సీఈఐఆర్ వెబ్సైట్ లో పూర్తి వివరాలు నమోదు చేస్తే వీలైనంత తొందరగా దొరికే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కమిషనర్ తెలిపారు.సీఈఐఆర్ లో ఎలా నమోదు చేసుకోవాలి.కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ఈ సీఈఐఆర్ అనే పోర్టల్ ద్వారా సెల్ఫోన్ పోయినా, దొంగతనానికి గురైనా వెతికి పట్టుకునేందుకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. సెల్ఫోన్ పోయిన వ్యక్తి ముందుగా సంబంధిత పోలీస్ స్టేషన్ లో ముందుగా ఫిర్యాదు చేయాలి, లేదా మీసేవ కేంద్రానికి వెళ్లి డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ సి ఐ ఆర్ గౌట్ ఇన్ అనే వెబ్సైట్లో లాగిన్ కావాలి. అందులో రిక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్/ స్టోలెన్ అనే లింకై క్లిక్ చేసి, సెల్ఫోన్ నెంబర్, ఐఎంఈఐ నెంబర్, కంపెనీ పేరు, మోడల్, కొన్న బిల్లు అప్లోడ్ చేయాలి. దీంతో పాటు ఏరోజు, ఎక్కడ పోయింది. రాష్ట్రం, జిల్లా, పోలీస్టేషన్లో ఫిర్యాదు చేసిన వివరాలు నమోదు చేయాలి. చివరిగా వినియోగదారుడి పేరు, చిరునామా, గుర్తింపు కార్డు, ఈమెయిల్ ఐడీ, ఓటీపీ కోసం మరో సెల్ఫోన్ నెంబర్ ఇవ్వాలి. ఇదంతా.. పూర్తయిన తరువాత ఒక ఐడీ నెంబర్ వస్తుంది. తద్వారా సంబంధిత ఐడీ ఫోన్ స్టేటస్ తెలుసుకోవచ్చు. ఏ కంపెనీ మొబైల్ అయినా సీఈఐఆర్ విధానం 24 గంటల్లోపు ఫోన్ పని చేయకుండా చేస్తుంది. సెల్ఫోన్ దొరికిన తర్వాత వినియోగదారుడు అదే వెబ్సైట్లోకి వెళ్లి అక్/ ఫౌండ్ మొబైల్ అనే లింక్ పై క్లిక్ చేసి.. ఐడీ నమోదు చేయగానే ఫోన్ అన్ బ్లాక్ అవుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.సీఈఐఆర్ వెబ్సైట్ పై అవగాహన కార్యక్రమాలు సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) గురించి ప్రజలకు అవగాహన కల్పించడం కోసం: సెల్ఫోన్ వాడుతున్న ప్రతి ఒక్కరికీ సీఐఈఆర్ గురించి తెలిసేలా పోలీస్ స్టేషన్లో, సర్కిల్ పరిధిలో, డివిజన్ పరిధిలో బ్లూ కోర్ట్స్, పెట్రో కార్ సిబ్బందిచే అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని. సెల్ఫోన్ పోయిన వెంటనే తమ పరిధిలోని పోలీసులకు సమాచారం అందించి సీఈ ఐఆర్ అప్లికేషనన్ను సద్వినియోగం చేసుకోవాలని, ఫోను పెద్దదైన చిన్నదైనా అందులో ఉన్న డాటా చాలా ముఖ్యమని ఇప్పుడు ఆన్లైన్ ట్రాన్జక్షన్స్ ప్రతి ఒక్కరు కూడా సెల్ఫోన్ ద్వారానే చేయడం జరుగుతుందన్నారు. ఫోన్ ఎక్కడ పడిపోయినా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ లో సీఈఐఆర్ పోర్టల్ లో డాటా ఎంట్రీ చేసుకోవాలని కమిషనర్ ప్రజలకు సూచించారు. పోయిన ఫోను మళ్లీ దొరకదు అనుకున్న ఫోను, పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బందినికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐటీ సెల్ ఎస్ఐ నరేందర్ రెడ్డి, ఐటీ కోర్ సిబ్బంది స్వప్న, శ్రీకాంత్, రమేష్, మల్లేశం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిరత్న పొందిన రామకోటి రామరాజుకు ఘన సన్మానం

### రాముని సేవకే అంకితమైన గొప్ప రామభక్తుడు

### మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి



అక్షర విజేత గజ్వేల్ :

భద్రాచలం దేవస్థానం అపర రామదాసుగా కీర్తించిన రామకోటి రామరాజకు ఆధ్యాత్మిక సేవా రంగంలో భక్తిరత్న జాతీయ గౌరవ పురస్కారం అందుకున్న శుభ సందర్భంగా గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి శుక్రవారం నాడు రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అపర రామదాసుగా పేరు ప్రఖ్యాతలు గాంచిన రామకోటి రామరాజు తన జీవితాన్ని రామునికే అంకితమిచ్చిన మహా భక్తుడన్నాడు. రామ నామాన్ని గత 25సంవత్సరాల నుండి లక్షల మంది భక్తులతో రామకోటి వ్రాయించడం రామకోటి రామరాజుకే చెందిందన్నాడు. తెలంగాణ రాష్ట్రం నుండి రామకోటి రామరాజుకు భక్తిరత్న జాతీయ గౌరవ పురస్కారం దక్కడం మనకే కాదు తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం అన్నారు. మరెన్నో అంతర్జాతీయ పురస్కారాలు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ రహీమ్, బొగ్గుల చందు, దుంబాల లక్ష్మి కిషన్ రెడ్డి, పంబాల అర్చన శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.



## వన మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్



అక్షర విజేత సిద్దిపేట


మరో పదేళ్లపాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండేలా ప్రజలు దీవించాలని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ కోరారు. సిద్ధిపేట లో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో సిద్దిపేట మునిసిపల్ కమిషనర్ కే ప్రసన్నారాణి తో కలిసి సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మంత్రులు పొన్నం ప్రభాకర్ కొండ సురేఖ దామోదర్ రాజనర్సింహ సీతక్క శ్రీధర్ బాబు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు జూపల్లి కృష్ణారావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫోటోలతో కలిసి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. కోరుకున్న తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యమవుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పచ్చగా ఉండాలంటే ప్రతి ఒక్కరు విధిగా మొక్కలను నాటాలని రాష్ట్రం పచ్చగా సుభిక్షంగా ఉంటుందని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని సీఎం రేవంత్ రెడ్డి నెరవేరుస్తున్నారని అన్నారు. మాట ఇస్తే వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని అది కాంగ్రెస్ పార్టీ నైజం అని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ అమలుచేసి తీరుతామని అన్నారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు రాజీనామా చేసి మాటకు కట్టుబడి ఉండాలని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఇచ్చిన మాట నెరవేర్చుకోకపోతే ప్రజల్లో అభాసుపాలు అవుతారని అన్నారు. పుట్టినరోజు వేడుకల్లో ప్రతి ఒక్కరు ఒక్కొక్క మొక్క నాటి రాష్ట్ర మొత్తం ఆకుపచ్చగా మార్చుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సాకీ ఆనంద్ రియాజ్ బుచ్చిరెడ్డి నంగునూరు మండల అధ్యక్షులు తప్పెట శంకర్ సిద్దిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదారి మధు యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్ ఎన్ఎస్యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రాశాద్ సలీం సంతోష్ గౌడ్ నజ్జు అనిల్ తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వన మహోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్



అక్షర విజేత సిద్దిపేట
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వనమహొత్సవ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం రోజు సిద్దిపేట అర్బన్ పరిధిలో వేములవాడ రోడ్డు లో పెద్దమ్మ గుడి వద్ద ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దమ్మ గుడి నుండి ఇమాంబాద్ శివారు వరకు వరకు రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటాలని సెరికల్చర్ ఆఫీసర్ ఐలయ్య ని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ , మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది

# నిరుద్యోగ యువతను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



అక్షర విజేత ఎర్రుపాలెం:
నిరుద్యోగులను ఆదుకుంటామన్న ప్రభుత్వం వారి జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుకుంటుందని బిజెపి మండల అధ్యక్షులు నూతక్కి నరసింహారావు విమర్శించారు. ప్రభుత్వ తీరుపై యువ మోర్చా ఆధ్వర్యంలో ఎర్రుపాలెం మండల స్థానిక తాసిల్దార్ మన్నే ఉషా శారద కు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. టిఆర్ఎస్ ప ప్రభుత్వం నిరుద్యోగులను నమ్మించి చివరకు మొండి చెయ్యి చూపించిందని దుయ్యబట్టారు.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే ఆనవాయితీని కొనసాగించే దిశగా పనిచేస్తుందని మండిపడ్డారు. గ్రూప్ వన్ క్వాలిఫై అభ్యర్థుల 1:100 రేషియోలో జాబు క్యాలెండర్ రిలీజ్ చేయాలని,అదేవిధంగా గ్రూప్ టు, గ్రూప్ త్రీ ,పోస్టులు కూడా ఎట్టి ఆంక్షలు లేకుండా పెంచాలని ముఖ్యంగా మెగా డీఎస్సీ 25 వేల పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని భారతీయ జనతా పార్టీ యువమోర్చా డిమాండ్ చేసింది.కార్యక్రమంలో ఖమ్మం జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావు,ఎర్రుపాలెం బి జె వై ఎం అధ్యక్షుడు కన్న రామకృష్ణ,పిట్ల గోపాల్ రావు, రామ్ గౌడు, కృష్ణారెడ్డి,కత్తి రవి, శ్రీకాంత్ ,సురేష్,మోహన్ రావు, బుచ్చిబాబు,తదితర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# శాస్త్రీయత లోపించిన గురుకుల పనివేళలు




అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ మైనారిటీ గురుకుల పాఠశాలలో శుక్రవారం కొమురం భీం జిల్లా గురుకులాల కో-కన్వీనర్ కొమ్మినేని నరేష్ మాట్లాడుతూ. గురుకుల విద్యాసంస్థలకు నిర్ణయించిన పని వేళల్లో శాస్త్రీయత లోపించిందని, విద్యార్థులపై మానసిక వత్తిడిని పెంచే విధంగా ఉన్నాయని, వాటిని పునః సమీక్షించాలని అన్నారు. అసౌకర్యాల నడుమ విద్యార్థులు 3గంటల పాటు ఏకబిగిన కూర్చోవడం ఇబ్బందికరంగా ఉందని ఈ విషయంలో ప్రభుత్వం పునః సమీక్షించాలని కోరారు.

# ముబారస్పూర్ గ్రామంలో ఉన్న భూసమస్యను రెండు రోజులలో పరిష్కరించిన తొగుట పోలీసులు




అక్షర విజేత సిద్దిపేట
ముబారస్పూర్ గ్రామం మండలం దౌల్తాబాద్ జక్కుల నరసయ్యకు అయిదుగురు కొడుకులు లింగయ్య, పాపయ్య, నారాయణ, మల్లయ్య,రామచంద్రం మల్లయ్య కొడుకులు రాజయ్య, లింగం వారి పెదనాన్న రామచంద్రం వద్ద 1996 సంవత్సరంలో ఒక 1:13 గుంటల భూమిని కొనుగోలు చేసినారు ఖరీదు 13వేల రూపాయలు రాజయ్య 4,500, లింగం 9,500-/ ఇచ్చినాడు లింగయ్య పేరు పైన భూమి రిజిస్ట్రేషన్ చేసినాడు రామచంద్రం. రాజయ్య కొడుకులు వెంకటేష్, యాదగిరి, 20 గుంటల భూమిని దున్నుకుంటూ వ్యవసాయం చేయుచున్నారులింగయ్య పేరుపై ఉన్న ఎకరాల 4:30 గుంటల భూమిని 25 సంవత్సరాల నుండి సాగు చేయకుండా రాజయ్య భార్య లక్ష్మి కొడుకులు వెంకట్, యాదగిరి అడ్డుపడుచున్నారు ఈ విషయంలో లింగయ్య ఎన్నోసార్లు పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ పెట్టగా సమస్య పరిష్కారం కాలేదు, అందరి చుట్టూ తిరిగి విసిగి వేసారి పోయినారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ వారి దగ్గరికి వెళితే సమస్య పరిష్కారం అవుతుందని ఎవరో చెప్పంగా విని లింగయ్య తేదీ 10 తారీకు-06 నేల- నాడు పోలీస్ కమిషనర్ కార్యాలయానికి వచ్చి పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ ని కలిసి తన భూమి తగాదా గురించి చెప్పుకొని బాధపడ్డాడు గత 25 సంవత్సరాల నుండి వ్యవసాయం చేయకుండా అడ్డుపడుతున్నారని చెప్పగానే సిపి వెంటనే స్పందించి తొగుట సిఐ లతీఫ్, దౌల్తాబాద్ ఎస్ఐ ప్రేమ్ దీప్ గ్రామానికి వెళ్లి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సీఐ,ఎస్ఐ ముబారస్పూర్ గ్రామానికి వెళ్లి లింగయ్య, వెంకట్, మరియు యాదగిరి,వారందరి కుటుంబ సభ్యులను పిలిపించి ఆరు గంటలు కౌన్సిలింగ్ ఇచ్చిన తర్వాత లింగయ్య తన పేరు మీద ఉన్న 20 గుంటల భూమిని వెంకట్, యాదగిరి పేర్లపై రిజిస్ట్రేషన్ చేసినాడు. లింగయ్య గత 25 సంవత్సరాల నుండి సాగు చెయ్యని భూమి యొక్క సమస్య రెండు రోజులలో పరిష్కరించినందుకు పోలీస్ కమిషనర్ ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మరియు తొగుట సీఐ లతీఫ్ ఎస్ఐ ప్రేమ్ దీప్ లను కలిసి భూమి సమస్య పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపి స్వీట్లు అందజేసినారు.

# బీజేవైఎం నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం శోచనీయం ... -బీజేవైఎం మండల అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి:




అక్షర విజేత/మరికల్/ధన్వాడ
ధన్వాడ: నిరుద్యోగులకు మద్దతుగా ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేయాలని, గ్రూప్ 2, గ్రూప్ 3 లలో ఉద్యోగ అవకాశాలను పెంచాలని, మెగా డీఎస్సీ నిర్వహించాలని బీజేవైఎం తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడి కాయక్రమంలో పోలీసులు బీజేవైఎం నాయకులను అక్రమంగా ముందస్తు అరెస్టులు చేశారు. బీజేవైఎం మండల అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగాల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇంతకు ముందున్న తెరాస ప్రభుత్వం ఎలాగైతే నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహారించిందో ప్రస్తుత కాంగ్రెస్ గవర్నమెంట్ కూడా అదే వైఖరి అవాలంబిస్తుంది. ఎన్ని అక్రమ అరెస్టులు చేసిన తెలంగాణ నిరుద్యోగులకు అండగా బీజేవైఎం పోరాట ఉద్యమం చేస్తూనే ఉంటుందని పేర్కొన్నారు.. బీజేవైఎం ఈ కార్యక్రమం లో ధన్వాడ మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, చరణ్ దాస్, చక్రవర్ధన్, రవికుమార్ గౌడ్, హరీష్ కుమార్, ఆకాష్, బాలరాజ్, తదితరులను అక్రమ అరెస్టు చేయడం జరిగింది.

# సిర్పూర్ యూ లో శనివారం జాబ్ మేళా




అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కొమురం భీం జిల్లా సిర్పూర్ (యూ) మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ఆవరణలో శనివారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ మిట్ట వెంకట స్వామి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మోడల్ స్కూల్, ఏఐఎస్ ఈసిటి ఒకేషనల్ ట్రైనింగ్ పార్టనర్ సంయుక్తంగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాకు 18 సంవత్సరాలు పైబడి, 10వ తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుతున్న యువత అర్హులని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన తహశీల్దార్



అక్షర విజేత ఎర్రుపాలెం:
ఎర్రుపాలెం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 30 మంది లబ్ధిదారులకు స్థానిక మండల కార్యాలయంలో శుక్రవారం తహశీ ల్దార్ మన్నే ఉషా శారద, ఎంపీపీ దేవరకొండ శిరీష సంయుక్తంగా కళ్యాణ లక్ష్మి, శాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ప్రభుత్వాలు పేదలకు అనేక విధాలుగా వాళ్ళ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు కృషి చేస్తాయని దానిని పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, జడ్పిటిసి శీలం కవిత, బండారు నరసింహారావు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనుమోలువెంకట కృష్ణారావు, మీడియా ఇన్చార్జి మల్లెల లక్ష్మణరావు,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు తల్లప రెడ్డి నాగిరెడ్డి, బుచ్చిరెడ్డిపాలెం ఎంపీటీసీ శీలం జయలక్ష్మి వెంకట్రామిరెడ్డి, మీనవోలు మాజీ సర్పంచ్ అనురాధ,ఎంపీటీసీ మల్లికార్జునరెడ్డి,రేమిడిచర్ల ఎంపిటిసి అప్పమ్మ ,నారాయణ, పిచ్చిరెడ్డి, శీలం అక్కిరెడ్డి, పసుపులేటి వెంకట్ నారాయణ, కర్నాటి సుధాకర్ రెడ్డి,శ్రీకాంత్,వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి లబ్ధిదారులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యము లో పనిచేసే జిల్లామిషన్ శక్తి మహిళా సాధికారిత కేంద్రం

**ఆధ్వర్యంలో 100 రోజుల ప్రత్యేక అవగాహన కార్యకరము**



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ బీ మోడల్ స్కూల్లో భారతీయ న్యాయ సంహిత చట్టంపై అవగాహన నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులందరూ సమాజంలో అన్ని రంగాలలో ముందుండాలని ప్రోత్సహిస్తూ వాళ్లకు సంబంధించిన ఆక్ట్ ల గురించి డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ శిరీష మరియు తులసి గారు తెలియజేయడం జరిగింది ఇందులో భాగంగా సఖి అడ్వకేట్ నవీన్ గారు మాట్లాడుతూ భారతీయ న్యాయ సంహిత చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. సఖి సి ఏ సాయవ్వ గారు మాట్లాడుతూ డొమెస్టిక్ వైలెన్స్ మరియు ఉమెన్ హెల్ప్ లైన్ గురించి తెలియజేయడం జరిగింది కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ భానుమతి మేడం మరియు పాఠశాల సిబ్బంది మరియు మహిళా సాధికార కేంద్ర సిబ్బంది శిరీష, శారద, తులసీ, సౌందర్య మరియు సఖి సిబ్బంది సాయవ్వ గారు మరియు లాయర్ నవీన్ ప్రమీల గారు పాల్గొనడం జరిగింది

# చెట్టుకు ఉరివేసుకొని రైతు ఆత్మహత్య



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన రాడ రాజేశ్వర్ 68 సంవత్సరాలు గల మున్నూరు కాపుకు కులానికి చెందిన రైతు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని బాల్కొండ ఎస్సై ఎం.డి యాసీన్ అరపత్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి వృత్తి వ్యవసాయం చేసుకునే వారని, గత కొంతకాలంగా మద్యానికి అలవాటు పడినాడని ఎస్ఐ పేర్కొన్నారు. దీంతో గత వారం నుండి కడుపు నొప్పితో బాధపడుతున్నాడని, కడుపునొప్పి భరించలేక, జీవితంపై విరక్తి చెంది, ఈనెల 4వ తేదీన రాడ రాజేశ్వర్ ఇంటి నుండి బయలుదేరి శ్రీరాంపూర్ గ్రామ శివారులో గల ఆయన తోటలోకి వెళ్లి అక్కడ గల మామిడి చెట్టుకు ఉరివేసుకొని చనిపోయాడని ఎస్సై తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు బాల్కొండ మండల ఎస్సై ఎం.డి యాసిర్ అరాఫత్ తెలిపారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
శనివారం జూలై 6,2024
హైదరాబాద్

SUBSCRIBE
ENABLE
NOTIFICATION

# తక్షణమే డిఎస్సీని రద్దు చేసి మెగా డిఎస్సీని ప్రకటించాలి



అక్షర విజేత గద్వాల్ బ్యూరో
గద్వాల జిల్లా కేంద్రంలో శుక్రవారం అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన నిరుద్యోగుల నిరసన ర్యాలీలో ముఖ్యఅతిథిగా జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరుద్యోగులకు సంఘీభావం తెలిపారు.అనంతరం జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ:తక్షణమే డీఎస్సీ ని వాయిదా వేయాలని డిమాండ్ చేశారు .25 వేల మెగా డీఎస్సీ ని ప్రకటించాలన్నారు.గ్రూప్ -1 ప్రిలిమినరీలో 1:100 క్వాలిఫై ప్రకటించాలని,గ్రూప్ 2 నోటిఫికేషన్ కు అదనంగా 2000. పోస్టులు పెంచాలని,గ్రూప్ 3 నోటిఫికేషన్ కు అదనంగా 3000 పోస్టను పెంచి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 2500 తక్షణమే అమలు చేయాలి. తక్షణమే ఉద్యోగ జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.తక్షణమే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కు చిత్తశుద్ధి ఉంటే, నిరుద్యోగుల పక్షాన ఉన్నట్లయితే తక్షణమే పై డిమాండ్లను అమలు చేయాలని ఆయన అన్నారు.

# ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకం స్ప్రింగ్ సీజన్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

## జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల అధికారి కె హనుమంతరావు

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
జిల్లా అల్పా సంఖ్యాఖ వర్గాల అధికారి వికారాబాద్ కే. హనుమంతరావు ఆదేశాల ప్రకారం తెలంగాణా రాష్ట్ర అల్ప సంఖ్యాక వర్గ సంక్షేమ శాఖ ద్వార విదేశాలలో ఉన్నత విద్య అభ్యసించ కోరి పేద మైనారిటీ (ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు, జైనులు బౌద్ధులు మరియు పారసీలు) విద్యార్థులకు ముఖ్యమంత్రి విదేశీ విద్య పథకం స్ప్రింగ్ సీజన్ కొరకు దరఖాస్తులు కోరనైనవి. ఈ పథకము ద్వార పేద మైనారిటీ లకు రూ.20.00 లక్షలు ఉపకార వేతనం, ఒక వైపు విమాన రవాణ ఖర్చులు క్రింద రూ.60,000 వరకు మంజూరు చేయబడును. డిగ్రీ (ఇంజనీరింగ్) లో 60శాతం మార్కులు ఉండి పోస్ట్ గ్రాడ్యుయేట్ చేయుటకు, పీ.హెచ్.డి చేయాలనుకునేవారు పీ.జి లో 60శాతం మార్కులు పొందిన వారు అర్హులు అని అన్నారు.జనవరి- 2024 నుండి జూలై- 2024 మధ్యకాలములో విదేశీ విశ్వా విద్యాలయాలలో ప్రవేశం పొంది ఉన్న మైనారిటీ విద్యార్థులు పథకానికి అర్హులని అన్నారు.ధరఖాస్తులు %ష్షష్.వశ్రీఖఅ-స్త్రుఖుఖువజూఖం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% ఆన్లైన్ వెబ్సైట్ ద్వార సమర్పించవలెను, ఆన్లైన్ చేయుటకు 08.07.2024 నుండి 07.08.2024 వరకు, దరఖాస్తు చేసుకొన్నా హార్డ్ కాపీలు జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ కార్యాలయము, కలెక్టర్ కార్యాలయము రూమ్ న%శీ%: ఎస్17 వికారాబాద్ యందు సమర్పించడానికి ఆఖరు ఆగస్టు 12 తేది లోగ సమర్పించాలని జిల్లా అల్పా సంఖ్యాఖ వర్గాల అధికారి కే. హనుమంతరావు తెలిపారు.పథకము పూర్తి వివరాలు, అర్హత ప్రమాణాలు, విద్య అర్హతలు, ధరఖాస్తు చేసుకోవలసిన దేశాల వివరాలు, మ్యాన్డేటోరీ రిక్వైర్మెంట్స్,ఎంపిక విధానం పైన తెలుపబడిన వెబ్ సైట్ లో లభించునని అన్నారు.



# సదాశివ నగర్ ఆదర్శ పాఠశాల విద్యార్థులను ఆదర్శవంతులుగా తీర్చిదిద్దుతున్న ప్రిన్సిపాల్ భానుమతి.




అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాలకు చెందిన 25 మంది విద్యార్థులు ట్రిబుల్ ఐటీ బాసర మొదటి జాబితాలో ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ భానుమతి తెలిపారు ఎంపికైన విద్యార్థులుఆకుల నేహా, ఎస్ మనోజ్ఞ, ఏం మనోజ్, బీ రుణాలిక, బి ప్రణవి భావిత్ కుమార్, డి రేష్మిత ,కె రిశ్విన్ ,ఏ చందన ,ఎస్ శివకుమార్, జి స్పందన, ఎం అశ్విత్, కే శివకుమార్, టి ఓంకార్, ఎన్ యశ్వంత్ రెడ్డి, బి నిఖిత, జి అమూల్య, ఏ నీరజ్, కే సాత్విక ,కే శ్రీకర్, డి కార్తీక్, కే కీర్తి, జి నిషల్ ఎంపికయ్యారని వీరిని ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం అభినందించారు

# అక్రమ అరెస్టులు మానుకోవాలి.... -రిటర్మెంట్ బెనిఫిట్ పెంచాలి....




అక్షర విజేత/మరికల్/ ధన్వాడ
మరికల్: అంగన్వాడీలకు రెండు లక్షల రిటర్మెంట్ బెనిఫిట్ కల్పించాలి ఉద్యమిస్తుంటే ప్రభుత్వం అక్రమంగా అరెస్టులకు పాల్పడుతుందని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ %డ% హెల్పర్స్ యూనియన్ సిఐటియు నారాయణపేట జిల్లా కో కన్వీనర్ గోవిందరాజ్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ మంజుల విమర్శించారు పోలీసులు చేత అక్రమంగా హేయమైన చర్య అని పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం చలో కొడంగల్ సీఎం ఇంటిముందు ధర్నా కు వెళుతుంటే అక్రమ అరెస్టులను చేస్తున్న ప్రభుత్వ వైఖరిని ఖండించాలి 40 సంవత్సరాలు ఐసిడిఎస్ లో బడుగు బలహీనవర్గాలకు సేవలందించిన అంగన్వాడీలకు అతి తక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్ అందిస్తూ అగౌరపరుస్తున్నారు అని వివరించారు.అంగన్వాడీల పోరాటంపై ప్రభుత్వం నిర్బంధాన్ని వెంటనే ఆపి రిటైర్మెంట్ అవుతున్న అంగన్వాడీలకు గౌరవపదంగా ఇంటికి వెళ్లేందుకు గత ప్రభుత్వం ఒప్పందం మేరకు బెనిఫిట్ కనీసం2 లక్షలు కల్పించాలని అన్నారు.రిటైర్మెంట్ అవుతున్న వారికి వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# పెరిగిన ధరలకు అనుగుణంగా కూలి పెంచాలి

ఎస్ రాజు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
పెరుగుతున్న నిత్యావసరాల ధరలకు అనుగుణంగా గ్రామాలలో వ్యవసాయ కూలీలకు కూలి రేట్లు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం సిఐటియు కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం ఎస్ రాజు అధ్యక్షతన నిర్వహించారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజనేయులు ఉపాధ్యక్షుడు అజయ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు పరికరాలు, పెండింగ్ బిల్లులు సకాలంలో చెల్లించాలన్నారు.ఉపాది గత పది సంవత్సరాల నుంచి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వ్యవసాయ కూలీలకు నాటి ప్రభుత్వము కూలీ రేట్లు పెంచకుండా, జి. ఒ నెంబర్ 48 సవరణ సవరించకుండా, కూలీలకు నిత్యవసర ధరల ను పెంచి భారాలు పెంచి అడుక్కుతినే విధంగా చేసింది. స్థాయిలో ఆవేదన వ్యక్తం చేశారునేటి ప్రభుత్వం ప్రజా పరిపాలన అన్నదాని అమలుపరచాలంటే వ్యవసాయ కూలీలకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా జోన్లవారీగా కూలీరేట్లను పెంచుతూ జీవోను తక్షణమే విడుదల చేసి గ్రామీణ ప్రాంతాల్లో టామ్ టామ్ ను వేసి కూలి రేట్లు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను వ్యవసాయ కూలీలను సమీకరించి సంబంధిత రెవెన్యూ జిల్లా కార్యాలయాల ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము అన్నారు కార్యక్రమంలో దేవన్న రాజు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బర్రెలక్కను అరెస్టు చేసిన పోలీసులు



అక్షర విజేత మహబూబ్నగర్ టౌన్ రిపోర్టర్
'బర్రెలక్క ను అరెస్ట్ చేసిన పోలీసులుకొల్లాపూర్ చెందిన బర్రెలక్క తెలంగాణ నిరుద్యోగ జేఏసీ నాయకులు మరియు ఇతర విద్యార్థి సంఘాల నాయకులు శుక్రవారం టీ జీ పీ ఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించేందుకు విద్యార్థి సంఘాల నాయకులు ప్రయత్నించడంతో ఉద్రిక్తత నెలకొంది. నిరుద్యోగుల తరపున ఆందోళన చేస్తున్న బర్రెలక్కను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం వారిని పోలీస్ శాఖ అధికారులు వాహనంలో పోలీస్ స్టేషన్కు తరలించారు.



# ఆడేల్లి పోచమ్మ జాతరలో అన్నదానం



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ బస్టాండ్ ప్రాంత సమీపంలో గల ఆడెల్లి పోచమ్మ ఆలయం వద్ద మున్నూరు వాడ సంఘం ఆధ్వర్యంలో ఆలయ నాలుగో వార్షికోత్సవం పురస్కరించుకుని జాతర ఘనంగా పోచమ్మ ఆలయం జాతరను పురస్కరించుకొని మహిళ భక్తులు బోనాలతో ఊరేగింపు నిర్వహించి, ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి, అమ్మవారికి జలాభిషేకాలు అనంతరం పోచమ్మ ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు, మొక్కులుచెల్లించి తీర్థప్రసాదాలు భక్తులు పుచ్చుకున్నారు.భక్తిశ్రద్ధలతో ఆడెల్లి పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు జరిపి, పుష్పలంగా వర్షాలు కులవాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, పిల్ల పాపలతో అన్ని వర్గాల కుటుంబ సభ్యులు చల్లగా ఉండాలని అమ్మవారిని అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# సింగరేణి.ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ కు తోటి సెక్యూరిటీ గార్డ్స్ ఆర్థిక సాయం.



అక్షర విజేత మందమర్రి
ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ తోట తిరుపతికి సింగరేణి సెక్యూరిటీ ఉద్యోగులు ప్రైవేట్ సెక్యూరిటీ ఉద్యోగులు కలిసి ఏరియా సెక్యూరిటీ అధికారి రవి చేతుల మీదుగా శుక్రవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందమర్రి పట్టణంలోనీ మొదటి జోన్ లో నివాసముంటు సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తూ ఉండగా గత నెల ప్రమాదవశాత్తు వి టి సి ముగించుకొని ఇంటికి వెళ్లే క్రమంలో బైకు బైకు గుద్దుకొని తలకి బలంగా దెబ్బ తగలడం జరిగిందన్నారు.ఆపరేషన్ కి 10 లక్షల రూపాయలు అవుతాయని తెలుసుకున్న సింగరేణి అధికారులు తొటి ఎస్ అండ్ పిసి సెక్యూరిటీ గాడ్స్,ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ అందరు కలిసి శుక్రవారం రోజు 104500 రూపాయలు వసూలు చేసి వారి కుటుంబానికి ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో క్లర్క్ శంకర్,సీనియర్ ఇన్స్పెక్టర్ రమేష్,జూనియర్ ఇన్స్పెక్టర్ సుధాకర్,ఫిట్ సెక్రటరీ లు సంజీవ్,రాజయ్య,సూపర్వైజర్ శ్రీకాంత్ ఎస్ అండ్ పిసి సిబ్బంది,ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్



అక్షర విజేత, నిజామాబాద్
ప్రతినిధి : జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జెడ్పీ పాలక వర్గం పదవీ కాలం పూర్తి కావడంతో కలెక్టర్ ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు కలెక్టర్ శుక్రవారం జిల్లా పరిషత్ కు చేరుకొని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈవో ఉష, పంచాయతీరాజ్ అధికారి శంకర్, ఇతర అధికారులు కలెక్టర్ కు స్వాగతం పలికి పుష్ప గుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు.






## జిల్లాలో చేపడుతున్న నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

## అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

జిల్లాలో చేపడుతున్న నిర్మాణ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర శాసన సభ సభాపతి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం కలెక్టరేట్ లోని స్టేట్ చాంబర్ లో ఫ్లైఓవర్ బ్రిడ్జి, ఆస్పత్రి, వైద్య కళాశాల నిర్మాణాల పనుల పురోగతిపై సంబంధిత ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రదీప్ జైన్ తో కలిసి సభాపతి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న ఆసుపత్రి, కళాశాలకు అవసరమైన సదుపాయాల కల్పనకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా త్వరలో ప్రారంభించుకొనున్న ఆసుపత్రికి మౌలిక సదుపాయాలతో పాటు నీటి సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులపై ఆర్ అండ్ బి అధికారులను సభాపతి అని తెలుసుకున్నారు. ఈ సమీక్షలో మున్సిపల్ కమిషనర్ మంజుల రమేష్, ఇంచార్జ్ అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్డిఓ వాసు చంద్ర, ఆర్ అండ్ బి ఇఇ లాల్ సింగ్, మిషన్ భగీరథ ఇఇ బాబు శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, ఆర్ అండ్ బి డిఈ, ఇఇ లు ఉన్నారు.

## 9న సీత్లా భవాని పండుగను జరుపుకుందాం...

### లంబాడీల ఐక్యవేదిక మరిపెడ మండల కోఆర్డినేటర్ గుగులోతు దేవేందర్ నాయక్



అక్షర విజేత మరిపెడ:-

బంజార గిరిజనులు ఎంతో పవిత్రంగా జరుపుకునే సీత్లా భవాని (దాటుడు) పండుగను వేర్వేరు తేదీల్లో కాకుండా గిరిజనులందరం ఈ నెల 9 మంగళవారం రోజున జరుపుకుని జాతి ఐక్యతను చాటుదామని లంబాడీల ఐక్యవేదిక (లైవ్) మరిపెడ మండల కోఆర్డినేటర్ గుగులోతు దేవేందర్ నాయక్ కోరారు. ఈ సందర్భంగా శు క్రవారం ఆయన మాట్లాడుతూ ప్రకృతిని పూజించడం, ప్రేమించడం గిరిజనుల ప్రత్యేకతని, గిరిజనుల కట్టు బొట్టు, వేశధారణ, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు అతి పవిత్రమైనయని అన్నారు. అదేవిధంగా పండుగల సందర్భంగా పశు వులను అలంకరించడం గిరిజన జాతి పూర్వీకుల నుండి ఆనవాయితీగా వస్తుందన్నారు. ఏడుగురు అమ్మవార్లు కాళికమాత, తులజ భవాని, మేరమ్మ యాడి (జగదాంబమాత), సీతమ్మమాత, మంత్రాల్మాత, హింగ్లాజ్మాత, ద్వాల్ అంగల్ యాడీలను కొలువు దీర్చి పంట పైర్లు, పశు సంపద బాగుండాలని ఆషాడమాసం శుక్లపక్షం మొదటి లేదా రెండవ మంగళవారం గిరిజన జాతి శోభ ఉట్టిపడేలా సీత్లా పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. అయితే అలాకాకుండా శుక్లపక్షం (చాందని రాత్) మొదటి మంగళవారం జూలై 9 మొదటి మంగళవారం రోజున సీత్లా పండుగను రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులంతా ఒక్కటై ఒకే సారి జరుపుకుని గిరిజన జాతి ఐక్యమత్యాన్ని చాటాలని ఆయన కోరారు.

## ప్రైవేట్ వాహనాల అడ్డగా మార్కెట్ యార్డ్.



అక్షర విజేత, కొండమల్లేపల్లి.

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను కొందరు ప్రవేట్ వ్యక్తులు తమ కార్లకు పార్కింగ్ అడ్డగా మార్చుకున్నారు. ప్రభుత్వం ఎన్నో లక్షలు వెచ్చించి రైతుల కోసం నిర్మించిన మార్కెట్ యార్డ్ ను ఇలా ప్రైవేట్ వ్యక్తులు తమ వాహనాలకు పార్కింగ్ గా మార్చుకున్నారు. దీనిపై ఎన్నోసార్లు మార్కెట్ యార్డ్ వాళ్లకు సమాచారం ఇవ్వగా వాళ్లు నామమాత్రంగా అప్పటికప్పుడు వాహనాలను తీయించడంతర్వాత యధావిధిగా కొనసాగడం జరుగుతుంది

## అక్రమ అరెస్టులపై పి డి ఎస్ యు ఏ బి వి పినాయకులు ఫైర్




అక్షర విజేత గట్టు మండలం

జోగులాంబ గద్వాల జిల్లాలో ఏబీవీపీ, పీడిఎస్ యూ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. అర్ధరాత్రి గట్టు పోలీసు స్టేషన్ కు తీసుకొచ్చారు.అరెస్టులకు నిరసనగా పోలీసులపై ఆయా సంఘాల నాయకులు మండిపడ్డారు.అర్ధరాత్రి అక్రమ అరెస్టులుదేనికి సంకేతమని, డి ఎస్ సి పోస్టులు పెంచుమంటే ఇంత నియంతృత్వమా ఇదేనా ప్రజా పాలన..!? అని పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు హాలింపాషా జిల్లా కార్యదర్శి శివకుమార్ మండి పడ్డారు.ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేయాలి, డి ఎస్ సి కనీసం 45 రోజుల వరకు పొడగించాలి, గ్రూప్స్ 1:50 పై ప్రభుత్వం పునరాలోచించాలి,గురుకుల అభ్యర్థులకు న్యాయం చేయాలి, అన్నీ శాఖలలో ఖలీలను ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.అరెస్టులతో విద్యార్థుల ఉద్యమాలను ఆపలేరు: ఏ బి వి పి సురేష్అక్రమ అరెస్టులతో విద్యార్థుల ఉద్యమాలను ఆపలేరని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ గద్వాల్ జిల్లా కన్వీనర్ సురేష్ అన్నారు అక్రమంగా అరెస్టు చేసి ధరూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని వారు పేర్కొన్నారు..ప్రభుత్వం మారింది కానీ, ప్రభుత్వ తీరు మారలేదు,అక్రమ అరెస్ట్ లు ఆగలేదు.అక్రమ అరెస్టులు ఉద్యమాలను ఆపలేరు. దగాపడ్డ ఈ తెలంగాణలో విద్యార్థులను మరియు నిరుద్యోగులను ఇంత నిర్లక్ష్యం చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగే వరకు విద్యార్థి లోకం గర్జిస్తుందని హెచ్చరిస్తున్నా మని తెలిపారు.హైదరాబాద్ లో టి జి పి ఎస్ సి ముట్టడిలో భాగంగా.., అలంపూర్ నియోజకవర్గ నిరుద్యోగ జాక్ నాయకులను అర్ధరాత్రి ఎక్కడికి అక్కడ ముందస్తుగా అరెస్ట్ చెయ్యడం జరిగింది.ఈ అక్రమ అరెస్టులను నిరసిస్తూ, ప్రభుత్వం వెంటనే డీ ఎస్ సి పోస్ట్ లను పెంచాలి. అలాగే ప్రిపేర్ అవడానికి మూడు నెలల గడువు ఇవ్వాలి. వెంటనే జాబ్ క్యాలెండర్ను విడుదల చేయాలని అయిజ పోలీస్ స్టేషన్ దగ్గర నిరసన చేయడం జరిగింది.ఈ నిరసనలో గిత్తల రాముడు, భరత్ రెడ్డి, బ్రహ్మయ్య ఆచారి, భగత్ రెడ్డి మరియు పరశురాముడు పాల్గొన్నారు.

## ఎస్టీ జాబితాలో ఆరెకటిక సంఘ సభ్యులను చేర్చాలి




అక్షర విజేత, మోర్తాడ్ : భారతదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో మిగతా రాష్ట్రాల మాదిరిగా ఆరే కటికే సంఘం సభ్యులను ఎస్టీ జాబితాలో చేర్చకపోవడం పట్ల గత కేంద్ర ప్రభుత్వం తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కేరళ కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలోని ఆరె కటిక సంఘం సభ్యులను ఎస్పీ జాబితాలో ఎస్టీ జాబితాలో చేర్చకపోవడం వల్ల గత కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేసిందని,నాలుగు రాష్ట్రాలకు చెందిన ఆరెకటికే సంఘ సభ్యులను ఎస్టీ జాబితాలో చేర్చకపోవడం వల్ల,తమ ఆరెకటికే కుటుంబ సభ్యులు ఉన్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో ఆరెకటికి సంఘ సభ్యులకు అన్యాయం జరిగిందన్నారు. దీంతో గత కేంద్ర ప్రభుత్వం అన్యాయం వల్ల తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కేరళ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల కు చెందిన నాలుగు రాష్ట్రాల అధ్యక్షులు మల్కారి ఆలూరు లక్ష్మణ్ రావు, అధ్యక్షులు సునమాజకుని, డి. కృష్ణారావు, నాలుగు రాష్ట్రాల ఆరె కటికే సంఘం అధ్యక్ష కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఢిల్లీకి నాలుగు రాష్ట్రాల ఆరెకటికే సంఘ సభ్యులు తరలివెళ్లి, ఢిల్లీలోని బి.సి తెలంగాణ సంఘ భవనంలో సౌత్ కు చెందిన నాలుగు రాష్ట్రాల ఆరెకటికే సంఘ సభ్యులు, నాయకులు, ఢిల్లీలోని తెలంగాణ బీసీ సంఘం భవనంలో సౌత్ కు చెందిన నాలుగు రాష్ట్రాల ఆరెకటికి రాష్ట్ర నాయకులు, నాలుగు రాష్ట్రాల ఆరెకటికి సంఘ సభ్యులు ఒకరోజు సమావేశం నిర్వహించుకున్నామని తెలిపారు. రెండవ రోజు తమ హక్కులను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలంటూ నిరసన, దీక్షలను నిర్వహించడం జరిగిందన్నారు. మూడవరోజు నాలుగు రాష్ట్రాలకు చెందిన ఆరెకటిక రాష్ట్ర లా సంఘం నాయకులు కేంద్ర న్యాయశాఖ మంత్రి వీరేంద్ర కుమార్ కు ఆరెకటికే సంఘం సభ్యుల సమస్యలను విన్నవించడమే కాకుండా వినతి పత్రం అందజేసినట్లు ఆరెకటిక సంఘం ఆయా రాష్ట్రాల ఆరెకట్కే సంఘం నాయకులు తెలిపారు. న్యాయశాఖకేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్ కు ఇచ్చిన వినతిపత్రంలో నాలుగు రాష్ట్రాలకు చెందిన ఆరెకటిక సంఘ సభ్యులను ఎస్టీ జాబితాలో చేర్చాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రతి పథకాలను ఆరెకటికి సంఘ సభ్యులకు అందించాలని వారు వినతిపత్రంలో పేర్కొని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారం కొచ్చిన నూతన కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఆరెకటికే సంఘం సభ్యులను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని తెలంగాణ రాష్ట్ర ఆరెకటికి సంఘం నాయకులతోపాటు నాలుగు రాష్ట్రాల ఆరెకటికే సంఘం నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా రాష్ట్రాల ఆరెకటికే సంఘం నాయకులు, రాష్ట్ర నాయకులు, తెలంగాణ ఆరెకటిక సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు వాంకర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## హత్నూర మండల బిఎస్పి పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన కె.పవన్ కుమార్

### వ్యక్తిగత కారణాల తోనే రాజీనామా చేసినట్టు పవన్ స్పష్టికరణ

### సన్నిహితులతోటి చర్చించాక భవిష్యత్ కార్యాచరణ ప్రకటన



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:

బహుజన సమాజ్ పార్టీ హత్నూర మండల అధ్యక్షుడు కె.పవన్ కుమార్ ఆ పార్టీ మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేశాడు. రాజీనామా లేఖను జిల్లా అధ్యక్షునికి పంపియ్యనున్నట్లు వెల్లడించారు. వ్యక్తిగత కారణాల వల్లనే పార్టీని వీడుతున్నట్టు ప్రెస్ నోట్ విడుదల చేశాడు. ఇన్ని రోజులు పార్టీ కి బహుజనులకు సేవచేసే అవకాశం కల్పించిన పార్టీ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు బి ఎస్పి పార్టీలో మంచి గుర్తింపు వచ్చిందని చెప్పారు. తాను ఎ రాజకీయ పార్టీలో చేరబోనని బ్రతికి ఉన్నంత కాలం అంబేద్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్ళడానికి ప్రయత్నిస్తానని పునరుద్ఘాటించారు. ఇప్పటి వరకు అనేక సామాజిక అంశాల పై మండలంలోని గ్రామాల్లో స్థానిక సమస్యల పై బి ఎస్పి ఆధ్వర్యంలో పనిచేశానని కానీ ఇప్పుడు పార్టీకి రాజీనామా చేసిన కూడా అంబెద్కర్ అడుగుజాడలొ నడుస్తానని మరోసారి చెప్పారు. భవిష్యత్తు కార్యాచరణ తనకు సన్నిహితులు, అభ్యదయ భావాలు కలిగిన వారందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటానని వెల్లడించారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి..

### -సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు అమ్ములు బాల నర్సయ్య



అక్షర విజేత కొండపాక

ఉమ్మడి కొండపాక గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని 9 నెలల జీతాలు లేక కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని డిమాండ్ చేస్తూ మండల సమీకృత కార్యాలయం ముందు కూర్చుండి అధికారుల లోనికి పోకుండా అడ్డుకొని ముట్టడి నిర్వహించి అనంతరం తహసిల్దార్ దిలీప్ కుమార్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల నర్సయ్య గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బర్మ కొమురయ్యలు మాట్లాడుతూ వివిధ గ్రామ పంచాయతీలలో మూడు నెలల నుండి 9 నెలల వరకు కార్మికులకు జీతాలు బకాయి పడ్డాయని వాటి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు వాటితో పాటు ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుపరచాలని కనీస వేతనము రూ 26000 రూపాయలు ఇవ్వాలని కార్మికులందరికీ గుర్తింపు కార్డులు వెంటనే ఇవ్వాలని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కార్మికులందరికీ ఇన్సూరెన్స్ చేయించాలని ఉన్న ఇన్సూరెన్స్ చేయించడంలో అధికారుల నిర్లక్ష్యం వహించి కార్మికులందరికీ ఇన్సూరెన్స్ కట్టించాలని డిమాండ్ చేశారు కార్మికులకు రావలసినటువంటి సబ్బులు నూనెలు చెప్పులు దుస్తులు ఇతర కార్మికుల పనిముట్లు ఇవ్వాలని కోరారు లేని పక్షంలో మండల వ్యాప్తంగా పనులు బందు పెట్టి నిరసన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు తహసిల్దార్ కార్మికుల వద్దకు వచ్చి మీ సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తామని ఎంపీడీవో గ్రామ కార్యదర్శులతో పరిపాలన అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కరిస్తామని మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో ముట్టడి కార్యక్రమాన్ని విరమించినట్లు తెలిపారు ఈముట్టడి కార్యక్రమానికి రైతు సంఘం మండల కార్యదర్శి ముడోజు కనకాచారి మద్దతు తెలిపారు. కొండపాక కుకునూరు పల్లి మండలాల అధ్యక్ష కార్యదర్శులు జాలిగామా ప్రభాకర్ భోగి సాయికుమార్ ఏలేశ్వరం రవీందర్ నాయకులు పల్లె శ్రీనివాస్ గొడుగు నారాయణ దున్న మల్లవ్వ పిల్లి లచ్చవ్వ నేరటి కలవ కనకవ్వ ముత్తయ్య కొమ్ము నర్సింలు ఆ మూర్తి ఎల్లయ్య నవీను రెండు మండలాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు





అక్షర విజేత NEWS

విజేత

శనివారం జూలై 6,2024

హైదరాబాద్

## మొక్కలు నాటిన బిజెపి నాయకులు



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం ఏర్గట్ల మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఎదుటి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను ఏరుగట్ల మండల బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి పురస్కరించుకొని మొక్కలు మండల కేంద్రమైన ఏర్గట్ల గ్రామంలో బిజెపి నాయకులు నాటడం జరిగింది. అంతేకాకుండా డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జ్యోతి వెలిగించి, పూలమాలలు వేసి గల నివాళు లర్పించారు. డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకల సందర్భంగా ప్రధాని మోడీ ఆశయాల మేరకు, ఆకాంక్షల మేరకు ఎర్గట్ల మండలంలోని అన్ని గ్రామాలలో రోజువారిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించడమే తమ బీజేపీ లక్ష్యమని వారు పేర్కొన్నారు. ప్రతి బూతులో ప్రతి గ్రామంలో బీజేపీ నాయకులు మొక్కలు నాటి సంరక్షిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల బిజెపి అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బోల్లి శంకర్, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి దాసరి, సీనియర్ నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కొండ ఘన శ్యామ్, విట్టల్, పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన షెడ్యూల్ కులాల విద్యార్థులకు సన్మానం



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ రైతు వేదిక భవనంలో శుక్రవారం రోజున మోర్తాడ్ మండలంలో పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన దళిత విద్యార్థిని, విద్యార్థులకు దివంగత మాదరి అన్నపూర్ణ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు మాధురి రాజన్న పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన దళిత విద్యార్థులకు ప్రతిభ పురస్కారాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రతిభ పురస్కారాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోర్తాడ్ మండల విద్యాశాఖ అధికారి ఆంధ్రయ్య, తాసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో తిరుమల, వ్యవసాయ శాఖ అధికారి ఏ.వో లావణ్య, ఎన్.డి.సి.సి.బి డైరెక్టర్ మోత్కు భూమన్న, పిఆర్టియు మండల అధ్యక్షులు మగ్గిడి ప్రవీణ్, పిఆర్టియు ప్రధాన కార్యదర్శి ప్రగతి కుమార్, ఎస్సీ, ఎస్టీ, మండల అధ్యక్షులు రాజేశ్వర్ లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ప్రతిభ పురస్కారాల సందర్భంగా మండలంలో పదవ తరగతి లో ప్రతిభ కనబరిచిన దళిత విద్యార్థిని, విద్యార్థులకు, మా దారి అన్నపూర్ణ ట్రస్ట్ వ్యవస్థాపక ఆధ్వర్యంలో మాదరి రాజన్న, ముఖ్యఅతిథిగా విచ్చేసిన పలువురు మండలఅధికారులు, నాయకులు, ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పూలమాలలు వేసి, శాలువలు కప్పి, మెమొంటోలు అందించి ఘనంగా విద్యార్థులకు పురస్కారం గావించారు. ఈ సందర్భంగా మండల అధికారులు, ట్రస్ట్ వ్యవస్థాపకులు, నాయకులు, పిఆర్టియు మండల సంఘ నాయకులు మాట్లాడుతూ, పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన దళిత విద్యార్థిని, విద్యార్థులు ముందు చూపుతో ఇంటర్ లోను ,డిగ్రీలోనూ, ఉన్నత స్థాయి విద్యాలోనూ రాణించి ఉన్నత స్థాయికి ఎదిగి, ఉద్యోగాలు చేస్తూ తమ తల్లిదండ్రులకు, గ్రామాలకు, ప్రోత్సహిస్తున్న ట్రస్ట్ వ్యవస్థాపకులకు, అధికారులకు, పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు విద్యార్థులకు సూచిస్తూ కోరారు.



# గురుకులలో నాణ్యమైన విద్య ఆహారం సదుపాయాలు కల్పించండి.

### గురుకుల ప్రిన్సిపాల్ కు వినతి

### ధర్మ సమాజ్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు వీరపాగ రామకృష్ణ







అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

తెలంగాణ రాష్ట్ర వ్యక్తంగా గురుకుల సంక్షేమ వసతి గృహాల్లో కుటుంబ శాతం పైగా నిరుపేద పిల్లలు బీసీ ఎస్సీ ఎస్టీ పిల్లలు చదువుతున్నారని గురుకుల వసతి గృహాల్లో తక్షణమే సదుపాయాలు కల్పించాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కు శుక్రవారం దినపత్రాన్ని అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల సంక్షేమ వసతి గృహాల్లో అభివృద్ధి అది నా అధునాతనామైన విద్య బోధన అందించి నాణ్యమైన వసతి గృహము సదుపాయాలు ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు అలాగే మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం ఆహారం విద్యార్థులకు అందించాలని దారం గురుకుల బాలికల పాఠశాలలో అక్కడ ఉన్నటువంటి సమస్యలను కూడా ఆహారంగా నివాస వసతులు గురించి ఆహారం తాగునీరు బాత్రూం మొదలైన సౌకర్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు గురుకుల వసతి గృహాల్లో బాలికలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలని ఈ సందర్భంగా కోరారు ప్రధాన కార్యదర్శి కురుమయ్య యాదయ్య వెంకటయ్య ధర్మ స్టూడెంట్ యూనియన్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు శివ తదితరులు పాల్గొన్నారు

## పరిసరాల పరి శుభ్రత, ఫ్రైడే డ్రై డే తో దోమల నియంత్రణ



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినధి : సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ పట్టణ ఆరోగ్య కేంద్రం వినాయక్ నగర్ పరిదిలోని గాయత్రి నగర్ నందు క్షేత్రస్థాయిలో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఇందులో భాగంగా ఇంటి వద్ద గల కూలర్లు నీటి తొట్టిలలో దోమ లార్వాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలను తొలగించాలని, డ్రైనేజీల్లో పేరుకుపోయిన మురుగు, ప్లాస్టిక్, చెత్తాచెదారాన్ని తొలగించాలని, ఇంటి పరిసరాల్లో వాడి పారేసిన గ్లాసులు, కప్పులు, సీసాలు, బకెట్లు ,పగిలిన కుండలు, పాత టైర్లు, మొదలగు వాటిలో నీరు నిల్వకుండా వాటిని తొలగించాలన్నారు. అదేవిధంగా ఇళ్లలో వాడేటువంటి కూలర్లు నీటి తొట్టిలు ,సంపులు, ప్రతి శుక్రవారం శుభ్రంగా కడిగి ఎండపెట్టి మరుసటి రోజు నీటిని పట్టుకోవాలని లేనిచో దోమలు, డెంగీ దోమలు అందులో పెరిగి ఇళ్లలో నివసించే వారికి కుట్టడంతో డెంగ్యూ వ్యాధి ప్రబలునని చెప్పారు. అదేవిధంగా మలేరియా, చికెన్ గున్యా, మెదడువాపు, బోదకాలు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త పడాలన్నారు. డొమెస్టిక్, పెరి డొమెస్టిక్ నీటి నిల్వలను తొలగిస్తూ యాంటీ లార్వల్ స్ప్రే చేయాలని, దోమతెరలను వాడుతూ మెశ్ను కిటికీలకు అమర్చుకోవాలన్నారు. దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. అదేవిధంగా ప్రతి ఆదివారం ఉదయం 10 గంటలకు పది నిమిషాలు ప్రతి ఇంటి వద్ద నీటి నిల్వలను తొలగిస్తూ పరిసరాల పరిశుభ్రత పాటించినప్పుడు దోమల నియంత్రణ జరుగుతుందని జిల్లా వ్యాప్తంగా జిల్లా ప్రజలందరు వైద్య సిబ్బందికి, ఆశాలు, ఏఎన్ఎం లకు సహకరిస్తూ సీజన్ లో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు నియంత్రించాలని అదేవిధంగా నీటి కాలుష్యం జరగకుండా ప్రతి రోజు క్లోరినేషన్ చేసిన నీటిని వాడాలని, మిషన్ భగీరథ నీటిని, ఉపయోగించాలని, ఐఎస్ఐ మార్క్ కలిగిన వాటర్ ప్లాంట్ల నీటినే వాడి, డయేరియా, కలరా,అతి సారా, టైఫాయిడ్, ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అప్పుడే జిల్లాలో సీజనల్ వ్యాధులను అరికట్టిన వారం అవుతామని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్యకేంద్ర సిబ్బంది, పర్యవేక్షకురాలు శాంతకుమారి, ఏఎన్ఎం విఠాబాయి సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వనమహోత్సవంలో పాల్గొన్న అడిషనల్ డి ఆర్ డి ఓ బాలకృష్ణ

# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు



అక్షర విజేత కొండపాక

కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దుద్దెడ గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా అడిషనల్ డి ఆర్ డి ఓ బాలక్రిష్ణ మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని చెట్లను పెట్టి వాటిని రక్షణ కూడా చూడాలి. చెట్టును పెట్టడం వరకే మన బాధ్యత కాదు, చెట్లను పెట్టి వాటి రక్షణ కూడా మనం చూసుకోవాలి వాటిని మనం రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయి చెట్లను పెంచడం వల్ల వర్షాలు అధికంగా కురుస్తాయి ఎటు చూసినా చెట్లు పచ్చగా ఆహ్లాదంగా ఆనందకరంగా ఉంటాయి, చెట్లు మనకు ప్రాణవాయువు కూడా ఇస్తున్నాయి అని అన్నారు. దుద్దెడలోని రోడ్డుకి ఇరువైపులా చెట్లు నాటడం ప్రజల మధ్య వనమోత్సవం కార్యక్రమం జరుపుకోవడం ఆనందంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగేందర్ అమీనా ఎంపీడీవో వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ ఆరెపల్లి మహ మహ దేవు గౌడ్ మాజీ ఎంపీటీసీ బాలాజీ దుద్దెడ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వన మహోత్సవం లక్ష్య సాధనకు కృషి చేయాలి

# కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : వనమహోత్సవ కార్యక్రమం కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వనమహోత్సవం కార్యక్రమంపై అన్ని శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ శుక్రవారం డీ.ఎఫ్.ఓ వికాస్ మీనాలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా ప్రస్తుత 2024 సీజన్ లో ఆయా శాఖల వారీగా వనమహోత్సవంలో భాగంగా నాటాల్సిన మొక్కలకు సంబంధించిన లక్ష్యాలను గుర్తు చేస్తూ అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమించేలా చొరవ చూపాలని కలెక్టర్ అధికారులకు హితవు పలికారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం అయినందున విరివిగా మొక్కలు నాటాలని, దీనిని ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలని, నిర్ణీత గడువు లోపు లక్ష్యం పూర్తి చేయాలని సూచించారు. లక్ష్యాల సాధన కోసం అనువైన స్థలాలను గుర్తిస్తూ, మొక్కలు నాటడంతో పాటు జియో ట్యాగింగ్ పూర్తి చేయాలని, ఏకకాలంలో ఈ పనులు జరగాలని ఆదేశించారు. రోడ్లకు ఇరువైపులా ఖాళీ ప్రదేశాలతో పాటు, చెరువులు, కాలువ కట్టలపైనా పెద్ద ఎత్తున మొక్కలు నాటి, వాటి సంరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న మూడు వారాల్లోపు నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా వంద శాతం మొక్కలు నాటించాలని గడువు విధించారు. వనమహోత్సవ కార్యక్రమం ప్రగతి గురించి రోజు వారీగా నివేదికలు సమర్పించడంతో పాటు, వివరాలను వెంటదివెంట ఆన్ లైన్లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పచ్చదనం, పర్యావరణ పరిరక్షణతో ముడిపడిన వనమహోత్సవ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు ప్రాధాన్యతనిస్తూ లక్ష్యాల సాధనకై పకడ్బందీ ప్రణాళికలు రూపొందించుకుని తదనుగుణంగా అంకితభావంతో కృషి చేయాలని హితవు పలికారు. మొక్కలు నాటే కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేయాలని సూచించారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా కార్యక్రమాలను రూపొందించిన సమయంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలను ఆహ్వానించాలని, గ్రామీణ ప్రాంతాలలో మండల ప్రత్యేక అధికారులను, పట్టణ ప్రాంతాలలో మున్సిపల్ పాలకవర్గాల సభ్యులను భాగస్వాములు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



అక్షర విజేత NEWS

విజేత

శనివారం జూలై 6,2024

హైదరాబాద్

## గీత కార్మికుల సమస్యల పరిష్కరించాలని వినతి - గౌడ సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కో. కన్వీనర్ అంబటి బాలచంద్రం



అక్షర విజేత కొండపాక
గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సిద్ధిపేట ఎక్సైజ్ ఆఫీస్ లో సూపరింటెండెంట్ శ్రీనివాస మూర్తిని జిల్లా లోని గౌడ సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కో. కన్వీనర్ అంబటి బాలచంద్రం గౌడ్ ఆధ్వర్యంలో గౌడ సంఘం నాయకులు కలిసి సమస్యలను వివరించారు. అర్హులైన గీత కార్మికులకు లైసెన్స్ లు మంజూరు అయ్యే విధంగా చూడాలని కోరారు.ప్రమాదవషత్తు గాయపడిన , మరణించిన గీత కార్మికుల కుటుంబాలకు పెండింగ్ లో ఉన్న ఎక్సగ్రేషియా త్వరగా మంజురు అయ్యే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా లోని సొసైటీ లను ఏర్పాటు చేసి ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను అందే విధంగా కృషి చేయాలని కోరారు. దీనిపై ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస మూర్తి సానుకూలంగా స్పందిచినట్లు బాలచందర్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు కొడకండ్ల బిక్షపతి గౌడ్ , చిగురుపల్లి చంద్రశేఖర్ గౌడ్ , అంబటి నర్సింలు గౌడ్ , కొడకండ్ల కనకరాజు గౌడ్ , తిప్పరం హరీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చిగురుమామిడి లో కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం



అక్షర విజేత:చిగురుమామిడి
హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జిల్లా పరిషత్ సమావేశములో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర పై చేసిన అనుచిత వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ బేషరతుగా క్షమాపణ చెప్పాలని దళిత బహుజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కౌశిక్ రెడ్డి మాటలకు నిరసనగా చిగురుమామిడి మండల కేంద్రములో బస్టాండ్ వద్ద ధర్నా నిరహించి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి పార్లమెంటరీ విధానం మీద గౌరవం లేదని, వీధి రౌడీలా చిల్లర మల్లర మాటలు మాట్లాడుతున్నారన్నారు. బలహీన వర్గాలంటే చులకన భావమన్నారు. గీకురు రవీందర్ తెలంగాణ ఉద్యమం చేసినవాడని, కష్టపడి రాజకీయంగా ఎదిగి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడే నాయకుడని అన్నారు. ఉద్యమ కారుల మీద రాళ్లు రువ్వి, స్వార్థ రాజకీయం కోసం పదవుల పార్టీ మారిన చరిత్ర నీదని, ఉద్యోగాలు పెట్టిస్తానని డబ్బులు వసూలు చేసిన మోసకారివని దుయ్య బట్టారు. ఎమ్మెల్యేగా గెలిపించకుంటే కుటుంబ సభ్యులం సామూహికంగా విషం తాగి చస్తామని బ్లాక్ మెయిల్ చేసి గెలిచినోడివని ఏద్దేవా చేశారు. మా బహుజన బిడ్డకు బేషరుతుగా క్షమాపణ చెప్పకుంటే గ్రామల్లో తిరుగనివ్వమని, దళిత బహుజనులం నీ రాజకీయ గోరీ కడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి అంజయ్య, బోయిని వంశీకృష్ణ, జిల్లా ఫిషరీష్ డైరెక్టర్ జక్కుల బాబు, సొసైటీ అధ్యక్షులు చెరుకు సంజీవ్ ఠాకూర్ రాణా ప్రతాప్ సింగ్ కుమార్, గట్టు శ్రీనివాస్, పెసరు శ్రీనివాస్, దొబ్బల బాబు, బొమ్మగాని వెంకటేష్ గౌడ్, గందే రమేష్,కూరెళ్ళ కిషోర్, గట్టు రంజిత్, కూన బిక్షపతి, గట్టు సతీష్, గాజుల రాజు, పొగాకు రమేష్, గుజ్జుల రాజు, పొన్నం వెంకట్రాజయ్య, పొన్నం కనకయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలునాటే కార్యక్రమం ఒక ఉద్యమంగా చేపట్టాలి -అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : మొక్కలునాటే కార్యక్రమం ఒక ఉద్యమంగా చేపట్టాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం నిజామాబాద్ లోని సారంగాపూర్ అర్బన్ పార్క్ లో జిల్లా అటవీశాఖ అధికారులు నిర్వహించిన 75వ వన మహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొని అటవీశాఖ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణం అంటేనే భూమి, నీరు, గాలి, చెట్లు, జీవజంతు జాతుల రూపంలో మన చుట్టూ ఉన్న ప్రకృతి అని ఇదే మానవ మనుగడకు, అభివృద్ధికి అత్యంత అవశ్యకం అన్నారు. అటువంటి పర్యావరణం మొత్తం కాలుష్యం అవుతుందని హిందూ సంస్కృతి ప్రకారం సౌర శక్తిని సూర్యదేవునిగా, జలాన్ని గంగాదేవిగా కొలుస్తూ చెట్లను కూడా పూజించే సంస్కృతి మన భారతదేశంలోనే ఉందన్నారు. ఔషాద గుణం ఉన్న చెట్లు అరటి, రావి, తులసి, మర్రి, మామిడి, వేప వంటి చెట్లు పెరట్లో పెట్టుకొని పూజించేవాళ్ళం అని కానీ నేడు వాటిని పూజించడానికి గుడికి వెళ్ళసిన పరిస్థితి ఉందన్నారు.కాలుష్య నివారణకు, పర్యావరణ పరిరక్షణకు పెరుగుతున్న జనాభా, తరుగుతున్నా ఉత్పాదకత మానవ జాతి మనుగడకే ప్రమాదం అని దీని ప్రభావం పర్యావరణం పై పడుతుందని ఆర్ ఎస్ ఎస్ వంటి సంస్థలు 2018 సంవత్సరం ఆగస్టు 15 నుండి 22 వరకు దేశ రాజధాని ఢిల్లీలో 10 లక్షలకు పైగ నీడనిచ్చే, ఔషాద మొక్కలు నాటడం జరిగిందన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమ్మ పేరు మీద మొక్క నాటలని పిలుపునివ్వడం జరిగిందని,పట్టణాలలో నానాటికి కాలుష్యం పెరిగిపోతుందని భవిష్యత్ తరాల మన పిల్లలు బాగుండాలన్నా కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించాలన్న మొక్కలు నాటి వాటిని సంరక్షించడం అనేది చాలా ముఖ్యమన్నారు. అడవులను కాపాడుకోవలిసిన బాధ్యత, చెట్లను పెంచే బాధ్యత ప్రతి పౌరుడు తీసుకున్న రోజే మనం ఈ కాలుష్యన్ని నివారించి పర్యావరణాన్ని కాపాడుకోగాలుగుతామని,ఈ 75వ వన మహోత్సవం సందర్భంగా మనం అందరం ఒక ప్రతిజ్ఞ తీసుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని వాటి సంరక్షనను ఒక ఉద్యమంలా చేపట్టి పర్యావరణాన్ని కాపాడుదామని పిలుపునిచ్చారు. ధర్మో రక్షతి రక్షిత: అన్నట్లు వృక్షో రక్షతి రక్షిత : అంటే వృక్షన్ని మనము కాపాడితే వృక్షాలు మనల్ని కాపాడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ఎస్ వికాస్ మీనా, డిఎఫ్ఓ సుధాకర్, ఎఫ్ఆర్ఓ లు పద్మారావు, రాధికా, జిజిహెచ్ సూపరింటెండెంట్ ప్రతిమ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిని నిలువరించే బాధ్యత కమ్యూనిస్టులపైనే ఎక్కువ. సిపిఐ బాల నరసింహ.



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
దేశంలో బిజెపిని నిలువరించాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపైనే ఎక్కువగా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ అన్నారు. వనపర్తి సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం గోపాల్ అధ్యక్షతన జరిగింది. బాల నరసింహ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో కాంగ్రెస్ ఉదాసీనత వైఖరి వల్లే బలపడిందన్నారు. మహబూబ్నగర్ ఎంపీ స్థానంలో సీఎం 8 సార్లు పర్యటించినా, కిందిస్థాయి క్యాడర్ నిర్లక్ష్యం కారణంగా 4,500 స్వల్ప ఓట్ల తేడాతో ఆ సీటు కాంగ్రెస్ చేజారటం అందులో భాగమన్నారు. సికింద్రాబాద్లో అభ్యర్థి దానం నాగేందర్ గట్టిగా పని చేయలేదన్నారు. మల్కాజ్గిరి లో వేరే ప్రాంతం అభ్యర్థిని పెట్టటం కాంగ్రెస్కు మైనస్ గా మారిందన్నారు. ఇలా పలు చోట్ల వివిధ కారణాలు ఉన్నాయన్నారు. దేశంలో 400 స్థానాలు గెలుస్తామని ధీమాతో ఉన్న బిజెపి కేవలం 232 స్థానాలకే పరిమితమైందన్నారు. రామాలయం నిర్మించిన అయోధ్య ఎంపి స్థానంలో ఘోర పరాజయం చవి చూందన్నారు. అంతేగాక దేశంలోని ఆరు ప్రధాన దేవాలయాలు ఉన్న పార్లమెంటు సీట్లలో బిజెపి ఓడిందన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో వారణాసిలో 4 లక్షల అరవై వేల ఓట్ల మెజార్టీతో గెలిచిన నరేంద్ర మోడీ ఈ ఎన్నికల్లో కేవలం లక్ష 40,000 ఓట్ల మెజార్టీతో మాత్రమే గెలిచారన్నారు. ఆలయాల కంటే తమ అవసరాలు ముఖ్యమని సాధారణ ప్రజలు భావించి ఓట్లు వేయటమే కారణమన్నారు. కాంగ్రెస్ ఒంటెత్తు పోకడ వల్ల మధ్యప్రదేశ్, చత్తీస్గడ్, ఒడిస్సా తదితర రాష్ట్రాలలో చాలా సీట్లను ఇండియా కూటమి కోల్పోయిందన్నారు. సమిష్టిగా పనిచేసే ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. బిజెపి ఈ ఎన్నికల్లో చేతికి లబడినప్పటికీ, దాని మతతత్వ విస్తరణ సైదాంతిక పోరాటాన్ని ఆపలేదన్నారు. కమ్యూనిస్టు పార్టీల శక్తి తక్కువే అయినా, దాన్ని నిలువరించే సైదాంతిక బలం కమ్యూనిస్టులతో ఉందన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. ఆగస్టు 22 ,23 ,24 సిపిఐ రాష్ట్ర పార్టీ నిర్మాణ సభలు జరుగుతాయని, గ్రామ, మండల, జిల్లా నిర్మాణ సభలను అనుగ జిల్లా నిర్మాణ సభలను ఆలోగా పూర్తి చేసుకోవాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ పనితీరుపై నివేదిక ఇచ్చారు. గ్రామ మండల జిల్లా నిర్మాణ సభలను త్వరగా పూర్తిచేయలన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి కళావతమ్మ, రాబర్ట్, మోష, జే చంద్రయ్య, రమేష్, అబ్రహం, శ్రీరామ్ ,గోపాలకృష్ణ, గోపాల్, ఏ రవీందర్, శ్రీహరి, సీఎన్ శెట్టి, శాంతన్న, బాలరాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖర్జీ వర్ధంతి పక్షోత్సవంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే ధన్ పాల్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి పక్షోత్సవంలో భాగంగా భారతీయ జనతా పార్టీ ఇందూర్ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొని మొక్కను నాటారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతూ కేంద్ర పార్టీ పిలుపు మేరకు పదిహేను రోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా బిజెపి కార్యకర్తలందరు అమ్మ పేరుమీద ఒక మొక్క నాటలని పిలుపునివ్వగా శుక్రవారం మొక్కలు నాటడం జరిగిందని, శ్యామ ప్రసాద్ ముఖర్జీ మేధావి న్యాయవాది, విద్యావేత్త అని, 33 ఏళ్ల వయస్సులో కలకత్త యూనివర్సిటీ వీసీ గా పనిచేసారని,అఖిల భారతీయ హిందూ మహాసభల అధ్యక్షులుగా సేవాలాందించారని గుర్తు చేశారు. భారతదేశ మొదటి వాణిజ్యం పరిశ్రమల శాఖ మంత్రిగా పని చేసారని,జనసంఘ్ వ్యవస్థాపక స్థాపకులైన ముఖర్జీ దేశ సమగ్రత, ఐక్యతను కోసం హిందువులలో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందించడం ద్వారా జాతీయ పునరనిర్మాణం జరుగుతుందనే లక్ష్యంతో బిజేఎస్ స్థాపించడం జరిగిందని,జాతి ఐక్యతను ముప్పుగా భావించే ఆర్టికల్ 370ని ముఖర్జీ తీవ్రంగా వ్యతిరేకంచారని,ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్ ఔర్ దో నిషాన్ నహి ఛాలెంగే (ఒకే దేశానికి రెండు రాజ్యాంగలు, ఇద్దరు ప్రధానులు రెండు జాతీయ చిహ్నాలు ఉండకూడదు) అన్నారని, నరేంద్రమోదీ ముఖర్జీ ఆశయాలకు, ఆకాంక్షాలకు అనుగుణంగా 370 ఆర్టికల్ రద్దుచేసి కాశ్మీర్ ను సుందరికరణ చేయడాన్ని మనం చూస్తున్నామన్నారు ముఖర్జీ పార్టీ కోసం అహర్నిశలు శ్రామిస్తూ తన జీవితాన్నే అంకితం చేసి అతని మరణం కూడా నిర్బంధం లోనే ఒక మిస్ట్రీగా మిగిలిపోయిందని,ఆ మహనీయుని త్యాగానికి గుర్తుగా బలిదాన్ దివస్ జరుపుకుంటున్నామని బిజెపి కార్యకర్తలు, నాయకులు ముఖర్జిని ఆదర్శంగా తీసుకొని పని చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, ఉపఅధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ బిజెపి నాయకులు మండల అధ్యక్షులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థను బలహీనపరుస్తున్న మోడీ.

**-కేంద్ర బిజెపి ప్రభుత్వం బొగ్గు గనుల వేలం ఆపాలి.**

**-వామపక్ష పార్టీల డిమాండ్**

**-కలెక్టరేట్ ఎదుట ధర్నా వినతి**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.
వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట సిపిఎం, సిపిఐ,సిపిఐ మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని అడిషనల్ కలెక్టర్ నాగేష్ అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ బలహీనపడి మూతపడే వైపు తీసుకెళ్తున్న మోడీ ప్రయత్నాలను ప్రజలు అడ్డుకోవాలి.సింగరేణి బొగ్గు బ్లాక్ వేలం వెయ్యొద్దని అసెంబ్లీలో తీర్మానం చేయాలి. డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు అఖిలపక్ష పార్టీలను కలుపుకొని మోడీ దగ్గరకు తీసుకెళ్లాలి. వారన్నారు ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.డి. జబ్బార్, సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు సిపిఐ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి హనుమంతు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు మేకల ఆంజనేయులు,డి.బాల్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మండ్ల రాజు, రమేష్,లక్ష్మి,పట్టణ కార్యదర్శి డి.కురుమయ్య,మదన్,ఉమా,రాము సిపిఐ జిల్లా నాయకులు మోచ, గోపాలకృష్ణ,సిపిఐ మాస్ లైన్ జిల్లా నాయకులు ప్రసాద్ వామపక్ష పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.బి

